
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
బుధవారం 25 జనవరి 2023

పార్థివదేహానికి నివాళి

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని మున్యా నాయక్‌తండాలో బానోతు బాల మృతి చెందడంతో సోమవారం పార్థివదేహానికి జెడ్పీటీసీ భూక్యాసంజీవ్‌నాయక్ పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుశీల సాగర్ నాయక్, రమేష్, సర్పంచ్ బికారినాయక్, సీతారాం, లింగ, రాజేష్ నాయక్, నాగ, సుమన్, హరీష్, తరుణ్, మనోజ్, శ్రీను, సాయి పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన అనంతుల వీరస్వామి అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం పరామర్శించారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం రూ.10 వేల ఆర్థికసాయాన్ని సర్పంచ్, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి సునీత వెంకన్నలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ కమిటీ చైర్మెన్ కనకటి పళ్ళ వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, గ్రామఅధ్యక్షులు పెద్దింటి మధు అనంతులఅంజి, అనంతుల రాజు, ఏకస్వామి పాల్గొన్నారు.



రేపు జిల్లాకేంద్రంలో ట్రాక్టర్లతో పరేడ్

- వేలసంఖ్యలో పాల్గొనున్న రైతులు
- సిద్ధం చేసిన రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-నల్లగొండ

వ్యవసాయ చట్టాలు రద్దును డిమాండ్ చేస్తూ రైతన్నలు ఈనెల 26న గణతంత్ర దినోత్సవం రోజున నల్లగొండ జిల్లాలో ట్రాక్టర్ ర్యాలీ చేపట్టేందుకు రైతులు సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే వ్యవసాయ చట్టాల రద్దుకు కేంద్రం మొండి వైఖరితో వ్యవహరిస్తోంది. 11 దఫాల చర్చలు ముగిసినప్పటికీ ఫలితం తేల్చలేదు. దీంతో ఈ ర్యాలీ చేపడతామని రైతు సంఘాల నేతలు స్పష్టం



చేశారు. ఈ నెల 26న జిల్లా కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీకి పిలుపునిచ్చారు. దీంతో వేల సంఖ్యలో అన్నదాతలు ట్రాక్టర్లపై ర్యాలీలో పాల్గొననున్నారు. పోలీసుల అనుమతి కూడా దొరకడంతో శాంతియుతంగా నిరసనలు చేపట్టాలని రైతు సంఘాల నేతలు నిర్ణయించుకున్నారు. గణతంత్ర వేడుకలు ముగిసిన తర్వాత ఈ ర్యాలీని రైతులు ప్రారంభించనున్నారు. ప్రతి ట్రాక్టర్‌పై జెండాను ఉంచనున్నారు.

కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభం

ట్రాక్టర్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమై బీటీఎస్ భాస్కర్ టాకీస్ గడియారం మీదుగా హైదరాబాద్ రోడ్ వివేకానంద విగ్రహం వద్దకు చేరుకొని అక్కడి నుండి తిరిగి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి రామగిరి మీదుగా బస్టాండ్, గొల్లగూడ నుండి మేకల అభినవ్ స్టేడియం వరకు చేరుకొని ముగుస్తుంది.

ర్యాలీలో 3 మండలాల రైతులు...

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్, నల్లగొండ, తిప్పర్తి, మాడుగుల పల్లి రైతులు వేల సంఖ్యలో పాల్గొననున్నారు. జిల్లా కేంద్రంలో26 న జరిగే ట్రాక్టర్ ర్యాలీలో ఆయా మండలాల రైతులు భారీ ఎత్తున పాల్గొననున్నారు.

మోడీ ప్రభుత్వంతో రైతాంగానికి నష్టం

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు-ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసేందుకు కేంద్రం విద్యుత్ సంస్కరణల తేచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రై తాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి కేంద్రం ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. పెరుగుతున్న ధరలు అదుపు చేయకుండా కేంద్రం నిత్యావసర సరుకుల చట్టం తెచ్చి పేదపై బారాలు మోపే కుట్ర చేస్తుందన్నారు. ధరల పెరుగుదల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏండ్ల తరబడిగా తాస్తారం చేస్తుందన్నారు. వెంటనే పార్లమెంటులో కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. రైతు ఆత్మహత్యల నిరోధక చట్టం చేయాలన్నారు. మోడీ 8 యేండ్ల పాలనలో దేశ వ్యాప్తంగా 4.5లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతు రుణ మాఫీ ని ఏకకాలంలో అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసినట్టే రవాణ రంగాన్ని నాశనం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు.



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి . రైతుబంధు రైతు రుణమాఫీ రెగ్యులర్ రైతులకు వర్తించే పథకాలు కౌలు రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుకు నష్టం కలిగించే చట్టాలకు నిరసనగా ఈనెల 26న నల్గొండ జిల్లా కేంద్రాలం నిర్వహించే భారీ ట్రాక్టర్ ర్యాలీలో వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిజమైన లబ్దిదారులను గుర్తించి 'డబుల్' ఇండ్లు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ నిధులచే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన లబ్ధిదారులని గుర్తించి పంపిణీ జరిగేలా చూడాలని శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలని పురపాలక సంఘం నాలుగో వార్డు కౌన్సిలర్ గుత్త శమంతారెడ్డి కోరారు. మండల కేంద్రంలో మంగళవారం కేజేఎస్ గార్డెన్ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జూకంటి పౌల్‌లో ఆమె సమావేశమయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇల్లు పంపిణీ చేసేందుకు దీక్ష చేపడతామన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద , నిజమైన లబ్ధిదారులతో కలిసి నిరసన తెలిపి ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశామన్నారు.



వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జూకంటి పౌలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గేది లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం పూర్తి మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర స్రవంతి, వనపర్తి సర్వర్, గుర్జకుంట సరిత, గురజాకుంటా మంజుల ,చిలక వెంకటమ్మ, వాళ్ళాల ఉప్పలమ్మ, చిలుక మాధవి, దండ బోయిన లక్ష్మి, ముసం సంతోష, జంద్యాల లక్ష్మీ, సాయిమున్నిసా, పెంటమ్మ, నజమా పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు అండగా ఉంటాం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

నాయీబ్రాహ్మణులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని తాళ్లగూడెంలో నాయీబ్రాహ్మణులకు సేవింగ్ కటింగ్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు ఉదయం నుండి రాత్రి వరకు నిలబడే కష్టపడతారని, ప్రభుత్వం వారికి 50ఏండ్లకే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కానుగు బాలరాజు, నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ప్రకాష్, ప్రధానకార్యదర్శి సన్నాయిల రమేశ్, ఉపాధ్యక్షుడు బండి నర్సింహులు, కార్యదర్శి జంపాల రాము తదితరులు పాల్గొన్నారు.



త్రిబుల్ ఆర్ రోడ్ భూసర్వేను అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని అక్కంపల్లి మధిర సాయిరెడ్డిగూడెం పరిధిలో మంగళవారం త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూసర్వేకు వెళ్లిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ కోల్పోయిన భూమి స్థానంలో మరొకచోట భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ గణేష్‌నాయక్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారించడానికి వారి నివేదికను కలెక్టర్‌కు సమర్పించి వారికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మనోహర్, సర్వేయర్ జ్యోతి, రైతులు గూడూరు సురేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యాస మధు, బాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు

- 4 కేసుల్లో రూ.3.35 లక్షల నగదు, ఐదు తులాల బంగారం స్వాధీనం

నవతెలంగాణ-సూర్యాపేట

క్రికెట్ బెట్టింగులు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడని అరెస్ట్ చేసిన సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలను యస్పీ రాజేంద్రప్రసాద్ తన కార్యాలయంలో వెల్లడించారు. పట్టణంలోని తాళ్లగడ్డకు చెందినబొంత ఉదయ్ క్రికెట్ బెట్టింగులు ,వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో12.01.2023 రోజు రాత్రి స్థానిక చంద్రన్నకుంటలో దొంగతనం చేస్తుండగా ఆ ఇంటి యజమానికి మేలుకవ వచ్చి చూడగా నిందితుడు పరారయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం స్థానిక తన ఇంటి వద్ద పట్టుకున్నారు. అతను తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసి రెక్కీ నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతున్నట్టు విచారణలో అంగీకరించాడు. ఇదే క్రమంలో సూర్యాపేట 1 టౌన్ పరిధిలో 3 , సూర్యాపేట 2 టౌన్ పరిధిలో 1 దొంగతనాలు చేశాడు. ఇతను ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడి నష్టాలు రావడంతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. అతడి నుండి 4 కేసులకు సంబంధించి రూ.3.35లక్షల నగదు, 5 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని పోలీసులు న్యాయస్థానం నందు హాజరుపరిచారు. దొంగను చాకచక్యంగా పట్టుకున్న సీఐ రాజశేఖర్, ఎస్సైలు క్రాంతి, ఎస్‌కె.యాకుబ్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కర్నాకర్, కానిస్టేబులు సైదులు, ఆనంద్, మధులను ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ నాగభూషణం, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్, సూర్యాపేట ఎస్ఐలు పాల్గొన్నారు.



విద్యుత్ ఏసీడీ చార్జీలు ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-మోత్కూర్

ప్రజలపై ప్రభుత్వం మోపుతున్న విద్యుత్ అడిషనల్ కన్షప్షన్ డిపాజిట్ (ఏసీడీ) చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండువెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ డిస్కంల అంతర్గత సామర్థ్యం పెంచుకోకుండా వాటి భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయమన్నారు. ముడిసరుకుల ధరలు పెరిగాయని తప్పుడు లెక్కలు చూపించి వినియోగదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేయడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు డిస్కంలు ఫ్యూయల్ సర్‌చార్జీలు ఎప్పటికప్పుడు వసూలు చేసుకోవాలని విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటించటం అత్యంత దర్మార్గమని విమర్శించారు. ప్రభుత్వ కార్యాలయాలు రూ.వేల కోట్లలో బకాయిలు ఉన్నా ప్రభుత్వం నుంచి వసూలు చేయకుండా పేద ప్రజలపై భారం మోడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఏసిడి చార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

హాత్‌సే హాత్‌జోడో అభియాన్ యాత్ర మానిటరింగ్ కమిటీ కన్వీనర్‌గా ఆర్డీఆర్

- సభ్యులుగా ఉత్తమ్ పద్మావతి, పాల్వాయి స్రవంతి
- హర్షం వ్యక్తం చేస్తున్న దామన్న అభిమానులు

నవతెలంగాణ-సూర్యాపేట

ఫిబ్రవరి 6 వ తేదీ నుండి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర విజయవంతం కోసం ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మెన్ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం మానిటరింగ్ కమిటీని ప్రకటించారు. ఇందులో మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కన్వీనర్‌గా కీలక పదవిలో నియమించారు. ప్రధానంగా ఇటీవలే జరిగిన మునుగోడు ఉప ఎన్నికల నుండి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దామోదర్‌రెడ్డికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. ఆ రోజు కూడా మునుగోడు ఇన్‌చార్జిగా దామోదర్‌రెడ్డిని ముందు పెట్టి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి 6 వ తేదీ నుండి రాష్ట్రంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర చేపడుతున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం ప్రకటించిన హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర మానిటరింగ్ కమిటీలో దామన్నను కన్వీనర్‌గా నియ మిస్తూ పెద్దపీట వేశారు. దీంతో ఆయన పార్టీ పరంగా మరింత పట్టు బిగిస్తు న్నట్టుగా తెలుస్తోంది. అదేవిధంగా జిల్లాలోని కోదాడకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిని, మునుగోడుకు చెందిన పాల్వాయి స్రవంతిలను మానిటరింగ్ కమిటీ లో సభ్యులుగా నియ మించారు. ఏదిఏమైనా కన్వీనర్‌గా దామోదర్‌రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించడంతో జిల్లాలో దామన్న అభిమానులు, ఆయన వర్గీయులు, నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధికి ఆమడ దూరంగా అత్యంత వెనుకబడిన నియోజకవర్గం నకిరేకల్‌లో మీరు చేసిన అభివృద్ధి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి బీఆర్ఎస్‌లో చేరిన నాలుగున్నర ఏళ్ల కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలన్నారు. బీ. వెల్లంల ప్రాజెక్టును మూడు నెలల కాలంలో పూర్తి చేస్తానని ప్రకటించావు కాని మిగిలిన 30శాతం పనులను నేటికీ పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఉండాల్సిన గురుకులాలు ఇతర నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయడంలో తమరి అసమర్థత కనబడుతుందన్నారు. బీఆర్ఎస్ పాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే తమరిని ఇంటికి సాగనంపుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు ముద్దం విజయ్, బాదిని సోమయ్య, చనగాని రాజశేఖర్, అల్లి అంజన్ కుమార్, ఎండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటిపాక సతీష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.



హమాలీల రేట్ల పెంపు కోసం చర్చలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రైస్‌మిల్లులో పనిచేస్తున్న హమాలీల రేట్లు పెంపు కోసం మంగళవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులతో 11 డిమాండ్లపై చర్చలు జరిపినట్టు సంఘం గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరావు తెలిపారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. హమాలీల కూలిరేట్లు పెంచాలని ప్రస్తుతం ఉన్న రేట్లు ఏమాత్రం కూడా సరిపోవని మిల్లర్స్ యజమాని దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. మనదేశంలో పేదలు పేదవాళ్ళు మారిపోతున్నారని గ్రామీణ ప్రాంతంలో కూలీల దొరకకపోవడం వల్ల పట్టణాలకు వలస వెళుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కాకి అజయ్, నాగేశ్వరరావు, విజయ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు గెల్లి అప్పారావు, గజ్జి ప్రభాకర్ , కుక్క డప్పు కోటేశ్వరరావు, దొంగరి వెంకటేశ్వర్లు, కామీశెట్టి కిరణ్, ఓరుగంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీ, నోట్‌బుక్స్ బహూకరణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని యూపీఎస్ శ్రీనివాసపురం పాఠశాలకు మంగళవారం హుజూర్‌నగర్‌కు చెందిన రామిశెట్టి రామ్మూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఎన్నారై రామిశెట్టి శ్రీనివాస్ తల్లి శశికళ ద్వారా 20 వేలు విలువ చేసే ఎల్జీ టీవీని బహుకరించారు. అదేవిధంగా స్థానిక టీఆర్ఎస్ నాయకులు చావా వీరభద్రరావు విద్యార్థులకు అవసరమైన 6 వేల రూపాయలు విలువగల నోటు పుస్తకములు, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ పత్తిపాటి రమ్య నాగరాజు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ పారుపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. అనంతరం దాతలను ఘనంగా శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చిక్కుళ్ళ గోవిందు, పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్ తుళ్లూరి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, కుప్పాల రామమ్మూర్తి, ఆదిమల్ల రవికిషోర్, రాచకొండ మాస్టర్ వేణు, మరియు విద్యార్థుల పాల్గొన్నారు.



ఒకవైపు నిరాహార దీక్షలు...మరొకవైపు ఇండ్లకు నోటీసులు

- ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామ ప్రజలకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ 57 రోజులుగా నిరాహార దీక్షలు ధర్నాలు చేస్తుంటే అవేమి పట్టించుకోకుండా మంగళవారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ భద్రయ్య, వీఆర్ఏ నవనీత లు మా గ్రామా పంచాయతీకి వచ్చి ఇండ్ల నోటీసులు గ్రామ ప్రజలు అందరూ తీసుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున ఎంపీటీసీ ఉడత శారద ఆంజనేయులుయాదవ్, మాజీ సర్పంచ్ రావుల అనురాధ అధికారులతో మాట్లాడారు. మాకు భూముల నష్టపరిహారం ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ , పునరావాస కేంద్రంలో ప్లాట్లు కేటాయించి, ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.10 లక్షలచ్చి అన్ని వసతులు కల్పించాలని కోరారు. పూర్తి నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే ఇండ్ల నోటీసులు తీసుకుంటామని అధికారులకు తేల్చి చెప్పారు. దీంతో చేసేదేమీ లేక రెవెన్యూ అధికారులు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మెన్ ఉడుత మహేందర్, జిన నర్సింహ, సాబీర్ ఆకచారి, జిన్న సత్తయ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ రాజ్, సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాందాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండల కన్వీనర్‌గా బచ్చలకూర రామ్‌చరణ్ ఎన్నిక

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన బచ్చలకూర రామ్‌చరణ్ సీపీఐ(ఎం) మండలకన్వీనర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.



పశువులకు ఉచిత ఆరోగ్య బరువు గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 'ఉచిత ఆరోగ్య మరియు గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరాన్ని పెంచికల్‌దిన్న గ్రామం నందు సర్పంచు సుంకరవాణి శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మొత్తం జనరల్ కేసులు 21, దూడలకు నట్టల నివారనా మందులు వేసినవి 24 , ఆవులు, గేదెలలో గర్భకోశం వ్యాధి సంబందించి చికిత్సలు 47 పశువులలో చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల పశువైద్య అధికారి రవినాయక్, సుధాకర్‌నాయక్ (పోనుగోడు అధికారి), ఉపసర్పంచ్ ఎల్లబోయిన వెంకటి, వైద్యసిబ్బంది, నర్సింహాచారి, ,సబేరా, భాస్కర్, స్వప్న, రామయ్య, గ్రామ రైతులు కర్నాటి మురళి, నర్సింహారావు, సైదులు, శ్రీను, బుర్రి గురువయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



గుడికి దూరంగా మటన్ విక్రయాలు జరుపుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

గుడికి దూరంగా మటన్ విక్రయాలు జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఇచ్చిన పిర్యాదుల మేరకు మంగళవారం ఆయన పట్టణంలో మటన్ షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద ఆవు మాంసం గేద మాంసం కొత్తగా దుకాణాలు పెట్టి విక్రయిస్తున్నారని మతానగర్ ప్రజలు మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేసి మటన్ విక్రయాలను మటన్ మార్కెట్ వద్దనే విక్రయించుకోవాలని కోరారు. వెంటనే కమిషనర్ స్పందించి దుకాణదారుడు షాపును బంద్ చేపించి మటన్ మార్కెట్ వద్ద గాని గుడికి దూరంలో విక్రయించుకోవాలని దుకాణదారులకు తెలియజేశారు. లేనిపక్షంలో రూల్స్ ప్రకారం దుకాణం సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ పిచ్చయ్య, ఏఈ వరుణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





కారు ట్రావెల్స్ అసోసియేషన్‌కు బెంచీలు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



మండల కార్ ట్రావెల్స్ అసోసియేషన్ వారికి మాజీ జెడ్పీటీసీ ఒకటవ వార్డు కౌన్సిలర్, రాష్ట్ర బీజేపీ నాయకులు సేపూరి రవీందర్ మంగళవారం నాలుగు విశ్రాంతి సిమెంట్ టేబుల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి నరసింహ, మాస శ్రీనివాస్, గంజి గోవర్ధన్, చికలం మెట్ల అశోక్, దగ్గుల సైదులు, బూడిద శేఖర్, మేడి శంకర్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

నవతెలంగాణ-నల్లగొండ



ఉద్యోగులు బాధ్యతతో విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకం క్రింద (03) ఆఫీస్ సబార్డినేట్లుగా ఉత్తర్వులు జారీ చేసి వారికి నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఉప కార్య నిర్వహణ అధికారి కాంతమ్మ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమేశ్, పర్యవేక్షణ అధికారి సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో దళితబంధుకు అధిక నిధులు కేటాయించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో 3న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో దళిత బంధుకు అధిక నిధులు కేటాయించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022-23 సంవత్సరంలో కేటాయించిన 17,700 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని, నియోజకవర్గానికి 1500 వందల మందికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొదట ప్రకటించిన విధంగా 1500 కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని, రాజకీయ జోక్యం లేకుండా అధికారుల ద్వారా



అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులను దళిత బంధుకే ఖర్చు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు బడ్జెట్‌లో కేటాయింపు చేసి దారి మళ్ళించడం సరైనది కాదన్నారు. బడ్జెట్ లేక ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గత మూడేండ్లుగా దళితులకు పథకాలు అందడం లేదని తెలిపారు. దళిత బంధుపై ప్రజలలో అపోహలు ఉన్నాయని, అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు జరిగే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత బంధు సాధన కోసం మండల స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా నగేష్, కోడి రెక్కరాధిక, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో 30 లక్షల రూపాయలతో నూతనడ్రయినేజీ నిర్మాణ పనులకు, సీతారాంపురంలో రూ.8 లక్షలతో నూతన డ్రయినేజీ నిర్మాణ పనులకు శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. అదే విధంగాపట్టణంలోని షాబునగర్‌లో 5 కోట్ల 50 లక్షల రూపాయల నిధులతో నూతన వైకుంఠ ధామ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, ప్రజా



ఆరోగ్యశాఖ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, సీనియర్ నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, పట్టణ యువజన అధ్యక్షులు, కౌన్సిలర్ షైక్ జావీద్, మలగం రమేశ్, సాదినేని స్రవంతి శ్రీనివాస్, వంగాల నిరంజన్‌రెడ్డి, ఇలియాస్, బంటు రమేశ్, పునాటి లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి శ్రీనివాస్, మాజీద్, మన్నెం లింగారెడ్డి, తిరుమలగిరి వజ్రం, వేముల దుర్గారావు, వింజం శ్రీధర్, తిరంశెట్టి కోటేశ్వర్‌రావు, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, కొట్టూ ఆంజనేయులు, వింజం రాజేందర్, సుంకోజు మురళిచారి, జంజరాల నాగరాజు, యర్రబోతు సంజీవరెడ్డి, షేక్ ఫయాజ్, షైక్ నాగుల్ బాబా, అహ్మద్, షైక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నాంపల్లి

పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించి వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. పంచాయతీ కార్మికులు మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు పెండింగ్ వేతనాలను చెల్లించాలని ధర్నా నిర్వహించి సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మె చేయవలసి వస్తుందని హెచ్చరించారు. మండలంలో అనేక గ్రామపంచాయతీలో ఐదు నుండి 11 నెలల వరకు వేతనాలు పెండింగ్ ఉండడంతో కార్మికులు అర్ధాకళితో గడపాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామపంచాయతీలో బడ్జెట్ లేదని, బడ్జెట్ వచ్చిన తర్వాత ఇతర అవసరాలకు వినియోగించడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా ఆదివారం సెలవు లేకుండా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల, ప్రజాప్రతినిధుల వేధింపులు అరికట్టాలని, గ్రామ పంచాయతీలో పనిచేసిన కార్మికులకు సబ్బులు, మాస్కులు, శానిటైజర్ డ్రెస్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కార్మికులు నాంపల్లి నరేష్, గంటల రవి, గాదెపాక మరియమ్మ, వంగూరు ఈరమ్మ, సులోచన, ఎల్లమ్మ, రాములమ్మ ,లక్ష్మయ్య, ఎల్లయ్య, రామచంద్రం, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ :గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీవో ఝాన్సీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు వట్టిపల్లి హనుమంతు, ఊరు పక్క లింగయ్య, పెరుమాండ్ల మంజుల, ఊరు పక్క వెంకటయ్య, ఒంపు ముత్తమ్మ, ఆవుల ముత్తయ్య, మైలారం నరసింహ, సిరిసాల పోచమ్మ, గిరి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

26న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయండి



నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 26న జరిగే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల పిలుపునిచ్చారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకునే సందర్భంలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటికీ ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు.రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో 250 రైతు సంఘాలతో కలిసి ఉన్న సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్తంగా జనవరి 26న ట్రాక్టర్ల ర్యాలీతో నిరసనకు పిలుపునిచ్చిందన్నారు. అందులో భాగంగా నకిరేకల్‌లో జరిగే ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

30 లోగా పాఠశాలలు ప్రారంభించాలి

- ఆర్డీఓ చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

మన ఊరు మన బడి పథకం కింద ఎంపిక కాబడిన మోడల్ స్కూల్స్‌లను ఈనెల 30 లోపు ప్రజాప్రతినిధులకే ప్రారంభించాలని ఆర్డీవో చెన్నయ్య కోరారు. ప్రాథమిక పాఠశాల షాబు నగర్, ప్రాథమిక పాఠశాల ప్రకాష్‌నగర్, ప్రాథమిక పాఠశాల లను మంగళవారం సందర్శించి పనులను పరిశీలించారు. చిన్నచిన్న పెండింగ్ పనులు 29 లోపు పూర్తి చేసి 30వ తేదీన ప్రజాప్రతి నిధులచే ప్రారంభోత్సవాలు చేయించాలన్నారు. విద్యాశాఖ అధికారులు తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మిగిలిన మన ఊరు మనబడికి ఎంపిక కాబడిన పాఠశాలలో పనులు కూడా వేగవంతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనులు పూర్తయ్యే విధంగా సమీక్షలు



నిర్వహిస్తుందని అధికారులు ప్రతిరోజు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిల్లం చర్ల ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

వేతనాలు చెల్లించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-చండూరు

చండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న వివిధ కేటగిరి ఉద్యోగ కార్మికులందరికీ మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు, పెరిగిన వేతనాల ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు పది నెలల వేతనాలు ఏరియర్స్ కోసం గత 4 రోజులుగా సమ్మె చేస్తున్న చండూరు మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు, చైర్మన్ కు విన్నవించిన బడ్జెట్ లేదని రేపు మాకు ఇస్తామని మూడు నెలలుగా కాలం గడుపుతున్నారని విమర్శించారు. పెరిగిన ధరల నేపథ్యంలో నిత్యవసరంలో సరుకులు కొనలేక ఇంటి అద్దెలు కరెంట్ బిల్లలు కట్టలేక పిల్లల చదువులు చదివించుకోలేక అనేక ఇబ్బందులు కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త సంవత్సరంలో మొదటి పండుగ అయిన సంక్రాంతి రోజు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. మున్సిపల్ కార్మికులు పనిచేస్తేనే పన్నుల ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని వచ్చిన ఆదాయాన్ని పాలకవర్గం అధికారులు ఎంజాయ్ చేస్తూ కార్మికుల కడుపులు మారుస్తున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ప్రకటించి వేతనాలు పెంచితే పెంచిన ఏరియర్స్ కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మూడు నెలల పెండింగ్ వేతనాలు, పీఆర్సి ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ. చిన్న వెంకన్న , కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు లింగస్వామి, కోశాధికారి నాగరాజు, యూనియన్ నాయకులు ఏ. రామచంద్రు, కలమ్మ, చంద్రమ్మ ,అలివేలు ధనయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లలను రక్షించి, చదివించాలి

- నవజీవన్ స్కూల్‌లో అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆడపిల్లలను రక్షించి, చదివించాలని ఐసీడీఎస్ సుపెరువైజార్లు పద్మ, మాధవి, లీలాకుమారీ కోరారు. బాలికల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక నవాజీవన్ స్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం అడపిల్లలని, అలాంటి ఆడపిల్లల పట్ల వివక్షత చూపడం సరైంది కాదన్నారు. భ్రూణ హత్యల కారణంగా ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూఢ చారాలతో ఆడపిల్లలకు అన్యాయం చేయొద్దని సూచించారు. ఆడపిల్లలు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. అన్నింట్లో ఆడపిల్లలు ముందుండాలని కోరారు. ఆడపిల్లలపై దాడులను, వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. సమాజంలో సగ భాగం ఉన్న ఆడపిల్లలకు అన్నింట్లో సమాన హక్కులు కల్పించాలని, వాటి సాధనా కోసం ఆడపిల్లలు చైతన్య వంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం విజయ కుమారి, అంగన్వాడీ టీచర్లు విజయ, గౌసియా, నజమా, మెహరాజున్నిసా, షాహీన్, శబనా పాల్గొన్నారు.

కల్యాణ్ చక్రవర్తి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన మామిడి సైదయ్య, వసంత పెద్ద కుమారుడు ఈ నెల 15వ తేదీన నాగార్జున సాగర్ ఎడమ కాలువలో పడి ప్రమాదవశాత్తు మరణించారు. ఆయన కుటుంబాన్ని సీపీఐ (ఎం) నాయకులు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మామిడి సైదులు చిన్నప్పటి



నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో అటు తర్వాత సీపీఐ(ఎం) రాజకీయాలకు ఆకర్షితుడై కొంతకాలం వరకు పనిచేశాడని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వలన చిన్నపాటి ఉద్యోగం చేస్తూ వారీ సతీమణి వసంత అంగడివాడి వర్కర్ గా పని చేస్తూ పిల్లలను ఉన్నతంగా చదివించి ఉద్యోగం చేస్తున్న సమయంలో కళ్యాణ్ చక్రవర్తి ప్రమాదవశాత్తూ మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చిన్నపంగి నర్సయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, బీమపంగి వెంకన్న తదితులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు, పెండింగ్ బకాయలు విడుదల చేయాలని బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌పై ఆధారపడి చదువు కొనసాగిస్తున్నారు.



తెలంగాణ రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థుల ఫీజులు పెండింగ్‌లో ఉండడం వలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నాయన్నారు. హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు ప్రభుత్వం కేవలం 1500 రూపాయలు మాత్రమే ఇవ్వడం వలన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక అనారోగ్య సమస్యలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి హాస్టల్ విద్యార్థులకు నెలకు 4000 రూపాయలను చెల్లించాలని కోరుతూ ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు పదివేల ర్యాంకు నిబంధన ఎత్తివేసి ప్రతి బీసీ విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వ అందించాలన్నారు. బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేయలేకపోవడం వలన చాలామంది విద్యార్థులు చదువులు మధ్యలోనే మానివేసి కూలీ పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్‌ని విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచకపోతే పెద్ద ఎత్తున ప్రగతిభవాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పగిడి జిడయ్యా, పొలగని వెంకటేష్, పొలిశెట్టి అజయ్, అనిల్, పల్లా వెంకన్న, రాంబాబు, శ్రీను, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ :పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్‌లు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతుందని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగొని జనార్ధన్‌గౌడ్ విమర్శించారు. విద్యార్థుల స్కాలర్షిప్‌లు పెంచాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మండల యాదగిరి యాదవ్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కారింగు నరేష్ గౌడ్, జిల్లా నాయకుడు కొంపల్లి రామన్నగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మగొటి శివకుమార్, బచ్చనబోయిన సాయికుమార్‌యాదవ్, కడారినరేష్, రాజు, సంతోష్ పాల్గొన్నారు.

మంచినీటి ఇక్కట్లను తొలగించాలి


నవతెలంగాణ-నిడమనూరు



మండల కేంద్రంలో గత కొంతకాలంగా మంచినీరు సరఫరా కాక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, చేతి పంపులు శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా తయారయ్యాయని వెంటనే మరమ్మతులు చేయించి, నల్లాల ద్వారా మంచినీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రమోద్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు అందించడం లేదని ఒకటి రెండు వార్డులలో వచ్చినా కూడా రెండు బిందెలు ముంచకి నీరు రాగానే బంద్ అయిపోతున్నాయని చేతి పంపులు ఎక్కడ నడవడం లేదన్నారు. కొన్ని నెలలుగా చేతిపంపులు చెడిపోయి ఉన్న పట్టించుకునే నాథుడు లేడని, నీరుగుపయోగంగా తయారయ్యి డ్రయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక చెట్లు పొదలతో అశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో తిరిగి చేతిపంపులను, నేటి సరఫరాను పరిశీలించి ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం ఎంపీడీవో ప్రమోద్ కుమార్‌కు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించామని తెలిపారు. దళిత కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని, రెండు మూడు మాసాలుగా బల్బులు లేక వీధులు అంధకారంగా ఉన్నాయని, రాత్రి వేళలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు, కుంచెం శేఖర్, వింజమూరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో ఏ. కొండలరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గోపిలాయిపల్లి అక్కెనపల్లి గ్రామాల్లో గల కంటి వెలుగు వైద్య శిబిరాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఉప వైద్య శాఖాధికారి డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి, సిహెచ్ఓ బడుగు శ్రీరాములు, వైద్యులు సారా సుల్తానా, మనిషా, జ్యోతి పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో.. సమస్యల తోరణం

- చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అందరిది
- జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి
- నకిలీ భూమి పత్రాలు సృష్టించి రూ.50 వేలకు అమ్మకం సభా దృష్టికి అధికార, ప్రతిపక్ష ఎంపీటీసీలు
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల వ్యాప్తంగా విద్యుత్, ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, రెవిన్యూ, వ్యవసాయశాఖ, మహిళా సమాఖ్య ఐసీడీఎస్ ఉపాధి హామీ, ఎక్సైజ్ శాఖలలో సమస్యల నిండి ఉన్నాయని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో అధికార, ప్రతిపక్ష ఎంపీటీసీలు, సర్పంచులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి సమస్యల తోరణంతో వాడి వేడిగా కొనసాగింది. మండలంలోని నార్కట్‌పల్లి బ్రాహ్మణ వెల్లంల అమ్మనబోలు ఏపీ లింగోటం, బాజకుంట, దాసరి గూడెం, చిన్న తుమ్మల గూడెం షేర్ బాయి గూడెం గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని విరిగిన స్తంభాలు ఇబ్బందికరంగా ఉన్నాయని స్తంభాలు వేసి తీగలు బిగించలేదని ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ ను సమస్యలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. అమ్మనబోలు గ్రామ లైన్మెన్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామం ఎంపీటీసీ కొంపెల్లి సైదులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో 350 విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నాయని లో బడ్జెట్ తో అందుబాటులో లేవని పేర్కొన్నారు దీనిపై జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి స్పందిస్తూ మండలంలో ఉన్న విద్యుత్ సమస్యల పై పరిశీలించి అవసరం ఉన్న మేరకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు.


మండలంలో మిషన్ భగీరథ పైప్ లైన్ వేసేందుకు గ్రామాల్లో ఉన్న సీసీ రోడ్లను తవ్వేశారు. తిరిగి ప్యాచ్ పనుల మరమ్మతులు చేయలేదని చాలా గ్రామాల్లో నీరు సరఫరా కావడం లేదని ఎంపీటీసీలు సర్పంచ్ లు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పైపులు లైన్ కోసం త్రవ్విన సిసి రోడ్ల మరమ్మతులు చేసిన అనంతరం ఎంబీ రికార్డు నమోదు చేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ఏఈ అరుణ్ కుమార్‌కు ఆదేశించారు. మండల వ్యాప్తంగా ఫర్టిలైజర్ షాపులలో యూరియాను అధిక ధరకు విక్రయిస్తున్నారని అమ్మనబోలు ఎంపిటిసి కొంపెల్లి సైదులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్ నరేందర్ రెడ్డి వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్ ను ఆదేశించారు.

సమ భావన సంఘాలలో మహిళలు బ్యాంకు ద్వారా తీసుకుని మహిళా సమాఖ్య సభ్యుల ద్వారా డబ్బులను చెల్లించినప్పటికీ చెల్లించలేదని బ్యాంక్ అధికారులు పేర్కొంటున్నారని బ్రాహ్మణ వెల్లంల సర్పంచ్ మాధవి సభా దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జడ్పీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వస్తున్న ఆరోపణలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా సంఘాల వారిగ,రివ్యూ నిర్వహించి సమస్యను పరిష్కరించాలని మహిళా సమాఖ్య ఏపిఎం శ్రీనివాస్ ను ఆదేశించారు . మండలంలోని నార్కట్పల్లి అమ్మనబోలు చెరువులలో భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని నార్కట్ పల్లి ఎంపిటిసి 3 పాశం శ్రీనివాస్ రెడ్డి, అమ్మనబోలు ఎంపీటీసీ సైదులు, నార్కట్ పల్లి ఎంపీటీసీ 2 పుల్లెంల ముత్తయ్య పేర్కొన్నారు. దీనిపై స్పందించిన జడ్పీ చైర్మన్ ఎంపీపీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఐబి శాఖలు సమన్వయంతో భూములను కాకుండా అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నకిలీ భూమి పత్రాలు సృష్టించి 50 వేల కు అమ్ముతున్నారు. నార్కట్‌పల్లి పట్టణంలో గల వైయస్సార్ కాలనీలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇంటి స్థలాలలో మిగిలి ఉన్న కాళీ ప్లాట్లలో గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారుల సంతకాలతో నకిలీ పత్రాలను సృష్టించి 50 వేల రూపాయలకు అమ్ముతున్నారని నార్కట్ పల్లి ఎంపీటీసీ లు ముత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి సభా దృష్టికి తీసుకొచ్చారు.

చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అందరిది

జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరెందర్‌రెడ్డి

మండలంలో ప్రభుత్వ భూములు చెరువులు అన్యాక్రాంతానికి గురి కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరెందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలం సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఏప్రిల్ మాసం నుండి నేటి వరకు 15 వ ఆర్థిక ప్రణాళిక ద్వారా రాష్ట్రాలకు వచ్చే నిధులను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పై కక్ష సాధింపుగా యివ్వక తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిని ఆపాలని చూస్తుందని అన్నారు. యావత్ దేశములో మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం తప్ప మరో రాష్ట్రం లేదని అన్నారు. గతంలో 15 ఫైనాన్స్ నిధులు రాష్ట్రం ప్రజా అవసరాలను దృష్టి లో వుంచుకొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఇప్పుడు వచ్చే ఆర్థిక సంవత్సరం లో చేపట్టె పనులకు ముందుగా ప్రతిపాదనలు పంపాలని,పంపిన పనులను తప్ప మరే యితర పనులు చేయకుండా అడ్డుకునే కుటిల యత్నం చేస్తుందని అన్నారు.మండలంలో లిక్కర్, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా సమయపాలన లేకుండా నిర్వహిస్తున్నారని, దీనిపై ఎక్సైజ్‌శాఖ కటినంగా వ్యవహరించి, వాటిని నియంత్రించాలన్నారు. అదే విధంగా మండలంలోని



గ్రామాలలోని చెరువులు,ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురి కాకుండా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అదే విధంగా మండల కేంద్రంలో సొంత ఇల్లు లేని వారు చనిపోతే,అద్దెకు వున్న ఇంట్లో శవాన్ని పెట్టనీయక పోవడం వలన పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి తెలవగా 10 లక్షల రూపాయలు నార్కెట్‌పల్లి పట్టణంలొ పేద ప్రజలు శవాన్ని పెట్టుకోడానికి , దిన కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు భవన నిర్మాణానికి మంజూరు చేస్తానని అన్నారు . ఈ సర్వ సభ్య సమావేశంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో యాదగిరి, ,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి


ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

మండలంలో ఉన్న సమస్య లను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రజాప్రతినిధులు సూచించే సమస్యలను అధికారులు స్పందించి పరిష్కరించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని అధికారులు నిర్వహించే సమావేశాలకు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చి ప్రోటోకాల్ పాటించాలని అధికారులకు సూచించారు.

తాటి, ఈతచెట్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలి

నల్లగొండ కలెక్టరేట్:తమకు ఉపాధి అయిన తాటి, ఈత చెట్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు మంగళవారం అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో కొంతమంది రియల్ ఎస్టేటర్లు గ్రామ సరిహద్దులో గల సర్వే నెంబర్ 214 నుండి 226 వరకు గల భూములలో గల 156కు పైగా ఉన్న ఈత, తాటి చెట్లను తొలగిస్తున్నారని పేర్కొన్నారు. చెట్లను తొలగిస్తే వాటిపై ఆధారపడ్డ తమ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన చెందారు.అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఆ గ్రామ కళ్ళు గీత కార్మికులు కే .కృష్ణయ్య, బీ.ఎల్లయ్య కే.లక్ష్మయ్య, కే.సైదులు, కే.మల్లయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం 25 జనవరి 2023



పీఆర్సీ కమిటీని వెంటనే నియమించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో పనిచేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది నష్టపోకుండా లాభం చేకూరే విదంగా కొత్త పీఆర్సి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించారని టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండీ.అజీజ్ భాష అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2023 జూలై నుండి కొత్త పీఆర్సి అమల్లోకి రావాలంటే వెంటనే పీఆర్సి కమిటీని నియమించాలన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయటం వల్ల గతంలో ఒక్కొక్క ఉద్యోగి 4 నుండి 5 లక్షల రూపాయల నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లయ్య, ఎం.సత్యనారాయణ, ఎండీ.రజాక్ బాబా, వెంకటేశ్వర్లు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలు సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలో 15వ వార్డు నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్, 15వ వార్డు కౌన్సిలర్ కేఎల్ఎన్ రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్ నాథరెడ్డి, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఉన్నతవిద్య పొందితేనే హక్కులు సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి



బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు. మంగళవారం బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి బాలికల దినోత్సవాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం,బాలికల విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవం లక్ష్యాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నాయని అన్నారు.ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కులు,సమానత్వం సాధ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ స్వరూపరాణి, వసంత, ఉమామహేశ్వరి, హెల్పర్స్ సుజాత, రజిత,రేణుక తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : నేటి సమాజంలో ఆడపిల్లలు ధైర్యంగా శక్తివంతంగా ఎదగాలంటే కుటుంబంతో పాటు వారికి విద్య నందిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు.మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ప్రత్యేకాధికారి నాగరాణి, ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: సమాజంలో ఆడపిల్లలపై చిన్న చూపు ఉందని దీనిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మార్పు సొసైటీ సభ్యులు పోరెల్ల విప్లవ కుమార్ అన్నారు.మండల ఇంద్రంలో హంస ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో ఆయన మాట్లాడారు.అనంతరం కుట్టుమిషన్ కేంద్రంలో అమ్మాయిలను, అబ్బాయిలను సమానంగా చూస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రజిత, రేవతి, గంగ, సరిత, సంధ్యారాణి, దుర్గ, మౌనిక, పద్మ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.బాలికల విద్య సమాజం పాత్ర, బాలికల స్వేచ్ఛ సమానత్వ అవకాశాలు, అనే అంశాల పై 8వ, 9వ, 10వ తరగతి , కాలేజీ విద్యార్థులకు రాయించారు.అనంతరం కస్తూర్బాగాంధీ స్కూల్‌లో సమావేశం ఏర్పాటు చేసి గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు, డిక్షనరీలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సై యాదవేందర్‌రెడ్డి,తహసీల్దార్ హేమమాలిని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ, కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ సరస్వతి,జెడ్పీహెచ్ఎస్ రఘు, ప్రాథమిక పాఠశాల నాగలక్ష్మీ, ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జి వత్సవాయి లలిత, ఆర్గనైజర్ నాయిని సైదులు తదితరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్-2023 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల



జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి సన్నిధిలో శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మెన్ కోడి సైదులుయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుండి 9 వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడెంలింగయ్య, వీరబోయినరవి, జిల్లా గౌరవ సలహాదారులు మట్టిపల్లి సైదులు, జె.నర్సింహారావు, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు మట్టిపల్లి హనుమయ్య, మెంతెబోయిన సందయ్య, అమ్మనబోయిన మట్టయ్య, కంచుగట్ల శ్రీనివాస్,వజ్జెవినయ్‌యాదవ్, వజ్జ సాయి, గుండాల లింగయ్య, మెంతబోయిన లింగస్వామి, రాములు, వెంకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-చివ్వెంల



క్రీడలు మానసికోల్లాసానికి పెంపొందించుకోవడానికి దోహదపడ్తాయని జెడ్పీటీసీ భూక్యాసంజీవ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి అన్నారు.(జి జె ఆర్ కప్)గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉన్నత పాఠశాలల నియోజకవర్గ స్థాయి కబడ్డీ, కోకో,వాలీబాల్ ఆటలపోటీలను సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు ప్రారంభించారు.అనంతరం విద్యార్థులతో కబడ్డీ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మిర్యాలపార్వతమ్మ గోవిందరెడ్డి,రాజుతండా సర్పంచ్ ధరావత్‌భద్రునాయక్, వివిధ గ్రామాల ప్రజాపతినిధులు, గ్రామపెద్దలు, జేజేఆర్ యూత్ సభ్యులు, పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



మండలంలోని ఏపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి క్రీడలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి గొప్ప ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు.వారి ఆదేశాల మేరకు జనవరి 26న సూర్యాపేట నియోజకవర్గం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.అందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్‌స్కూల్ నుండి 350 మంది విద్యార్థులు భాగస్వాములయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ దామిడిమంజుల శ్రీనివాస్, సర్పంచ్ రజితసుధాకర్, ఎంఈఓ ధారాసింగ్, ఉపసర్పంచ్ అవిరె పద్మ అప్పయ్య, నోడల్ ఆఫీసర్ శంకర్‌నాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బషీరుద్దీన్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బ్రహ్మం, ఎంపీటీసీ,వెంకటరెడ్డి, విద్యా కమిటీ చైర్మెన్లు బందు మల్లయ్య, వరికుప్పల మధుసూదన్,కణాల మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి,జబ్రాద్దీన్,ఉపాధ్యాయులు, వార్డుసభ్యులు పోకల మధుసూదన్,జ్యోతి పాపయ్య,దామిడి రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్లర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



పాలక ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న సూర్యాపేటలో నిర్వహిస్తున్న ట్రాక్టర్ల ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం కోరారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని, వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరించాలని కోరారు. బ్యాంకుల రుణ పరిమితి పెంచడంతోపాటు ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల నిండిన రైతులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మురళి, మాజీ ఎంపీటీసీ పాశం నరసయ్య, వెంకటనారాయణ, సత్యనారాయణ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి చినరాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, ఎగ్గడి లింగయ్య, పిల్లి వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

అన్ని జిల్లాకేంద్రాల్లోనూ నీరా ప్రాజెక్టులు

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి జిల్లా సెంటరుకు నీర ప్రాజెక్టులను నెలకొల్పి నిరుద్యోగులను ప్రోత్సహించాలని గీత పనివారాల సంఘం రాష్ట్ర సెంట్రల్ కోఆర్డినేషన్ సెక్రెటరీ బొమ్మగాని నాగభూషణం డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ధర్మభిక్షం భవనంలో నియోజకవర్గ కార్యదర్శి బండారు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, గీత పనివారాల జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా నాయకులు దొరపల్లి శంకర్, దంతాల రాంబాబు,మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల సంఘం నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, బూర వెంకటేశ్వర్లు, శాంతి సంఘం నాయకులు తొగిటి మురళి, గోపగాని రవి పాల్గొన్నారు.

26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి



- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనవరి 26న జిల్లా కేంద్రంలో జరిగే ట్రాక్టర్‌ర్యాలీలో రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఆందోళ చేసిన రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నేటికీ అమలు చేయలేదని విమర్శించారు.రైతాంగం నిర్వహించిన పోరాటంలో మరణించిన కుటుంబాలకు వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎంఎస్‌స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రి శ్రీరాములు, దండా వెంకట్‌రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పల్లె వెంకటరెడ్డి, పల్లా సుదర్శన్, దేవరంవెంకటరెడ్డి,గుమ్మడవెల్లి ఉప్పలయ్య, దుగ్గి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

అరకొర నిధులతో జాన్‌పహాడ్ సైదన్న ఉర్సు ఉత్సవాలు

- ఆదాయం భారీగా ఉన్న మౌలిక వసతుల కల్పన శూన్యం
- వక్ఫ్‌బోర్డు పనితీరుపై మండిపడుతున్న నాయకులు, స్థానికులు
- ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్న పోలీసులు

నవతెలంగాణ-పాలకీడు

ఈనెల 26 నుండి మూడు రోజులపాటు జరగనున్న పవిత్ర జాన్పాడు సైదన్న దర్గా ఉరుసు ఉత్సవాలకు, గత సంవత్సరం లాగానే అరకొర నిధులను కేటాయించి వక్ఫ్ బోర్డ్ బాధ్యతను మరుస్తుంది. మరో 24 గంటల్లో తండోపతండాలుగా రానున్న భక్తులకు మౌలిక వసతుల కల్పనేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉత్సవాలకు వక్ఫ్బోర్డు నుంచి 20 లక్షలు తీసుకొస్తామని చెప్పిన అధికారులు ఊసరుమనిపించారు. కేవలం ఎనిమిదిన్నర లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. సీపీఐ(ఎం)మండల నాయకుడు అనంత ప్రకాష్ దర్గా ఉత్సవ ఏర్పాటను పరిశీలించి విస్తు పోయారు. సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలకుపైగా ఆదాయాన్ని అర్జిస్తున్న వోక్స్ బోర్డ్ దర్గా అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షకుపైగా రానున్న భక్తులకు కనీస సౌకర్యాలు అయిన నీటి వసతి, మహిళా భక్తులకు స్నాన నీటి ఘట్టాలు నిర్మించకపోవడం బాధాకరమన్నారు. 450 సంవత్సరాల ఘన చరిత్ర ఉన్న దర్గా నుండి కోట్ల రూపాయల



ఆదాయాన్ని పిండుకుంటున్న వర్ఫ్ బోర్డ్, ఆ డబ్బులు కొంత శాతం ఇక్కడ ఖర్చు చేసినా అనేక సమస్యలు తీరుతాయని సూచించారు. జూలకంటి రంగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో 25 లక్షల రూపాయలతో దర్గా విస్తరణ చేపట్టామని గుర్తు చేశారు. తర్వాత కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి ఇక్కడ జరగలేదని తెలిపారు. ఇప్పటికైనా ఇక్కడ సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మంత్రి కేటీఆర్ దృష్టికి జాన్పాడుదర్గా సమస్యలను తీసుకుపోవడం పట్ల సీపీఐ(ఎం) మండల పార్టీ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వం దర్గాని అభివృద్ధి త్వరగా చేయించేలా చూడాలని కోరారు. మరోవైపు దర్గాలో భక్తులు పవిత్రంగా భావించే సిఫాయి భావి పరిసరాలు మురికి కూపంగా మారాయి. ఆ బావి నీటితో స్నానం ఆచరిస్తే సర్వ రోగాలు దూరమవుతాయనే భక్తులకు ప్రాగాడ నమ్మకం ఉంది. అక్కడ స్నానమాచరించడానికి కనీస సౌకర్యాలు లేవు. నామమాత్రంగా ఉన్న స్థానపు గదులకు, మరమ్మతులు, నిర్వహణ చేపట్టకపోవడం దురదృష్టకరం. మరోవైపు ఏర్పాట్లను స్థానిక ఎస్సై సైదులుగౌడ్ పరిశీలించారు. భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ కేటాయించిన స్థలాలను పరిశీలించారు. నిర్వాహకులు భక్తుల దర్శనానికి ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లను పరిశీలించి సూచనలను చేశారు. దామరచర్ల వైపు నుంచి, నేరేడుచర్ల, మఠం పెల్లి నుండి వచ్చే భక్తులకు పార్కింగ్ స్థలాలను కేటాయించారు. స్థానికులు, భక్తులు రోడ్ల వెంబటి అన్నదానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని పోలీసులు తెలిపారు. భారీ జన సందోహం నేపథ్యంలో భక్తులు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా



ఉండాలన్నారు. స్థానిక కృష్ణా నది పుష్కర ఘాట్ వద్ద, ప్రమాద హెచ్చరికలను భక్తులు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

ప్రజాపంపిణీ వ్యవస్థను బలహీన పరుస్తున్న మోడీ ప్రభుత్వం

- వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు

నవతెలంగాణ-గరిడేపల్లి

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కారు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దారిద్ర రేఖకు దిగున ఉన్న పేదలందరికీ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలు అందించాలని ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ వ్యవస్థను మోడీ సర్కార్ ప్రజా పంపిణీ వ్యవస్థను రద్దు చేయాలని ప్రయత్నించడం పేదల వ్యతిరేక ప్రభుత్వమని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన హారభద్రత చట్టాన్ని నిర్వీర్యం చేసి నగదు బదిలీ పేరుతో పేదల నోట్లో మట్టిగొట్టాలని బీజేపీ ప్రయత్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థకు అధిక బడ్జెట్లో కేటాయించి ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల సరుకులను సబ్సిడీ ధరలతో అందించాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రేషన్ కార్డులు పంపిణీ జరిగా 2021 నాటికి జనగణ జలగని కారణంగా లక్షలాది మంది పేదలకు రేషన్ కార్డు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థను అధిక నిధులు కేటాయించి అందరికి ఆహార ధాన్యాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉచితాలు అనే పేరుతో వ్యవస్థను



బలహీనపరచటం సరైంది కాదని మోడీ సర్కారు నిర్లక్ష్యం కారణంగా దేశంలో ఆకలి చాలు పెరుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిబిటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పఠాన్ మహబ్ అలీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ దొంగతనం చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

నవతెలంగాణ-సూర్యాపేట

జాతీయ రహదారుల వెంట ఆగి ఉన్న లారీలను లక్ష్యంగా చేసుకొని డీజిల్ దొంగతనం చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన సంఘటన మంగళవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.యస్పీ రాజేంద్రప్రసాద్ అరెస్ట్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ప్రకాశం జిల్లాలోని పుల్లలచెర్వు మండలం గంగవరంకు చెందిన లెక్కల పూర్ణయ్య,గుంటూర్ జిల్లాలోని ఈపూర్ మండలం ఎర్రగుంటకు చెందిన బానావత్ కృష్ణానాయక్, ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకం మండలం గుట్లపల్లికి చెందిన కునిశెట్టి మూశలయ్య 4, 5 రోజులుగా సూర్యాపేట జాతీయ రహదారి వెంట పక్కకు ఆగి ఉన్న లారీలను లక్ష్యంగా చేసుకొని వాటి పక్కన వీరి లారీని ఆపి వీరి లారీకి అమర్చి ఉన్న మోటార్ సహాయంతో డీజిల్ దొంగలిస్తున్నారు.ఇలా తీసుకున్న డీజిల్‌ను ప్రకాశం, గుంటూరు జిల్లాలోని వారి ప్రాంతాల్లో వ్యవసాయ దారులకు అమ్మి డబ్బులు సంపాదించుకుంటున్నారు.కాగా మంగళవారం స్థానిక ఖమ్మం ఎక్స్‌రోడ్డులో వాహనాల తనిఖీలో భాగంగా ఒక లారీని ఆపి చెక్ చేస్తుండగా లారీ డ్రైవరు సరైన సమాధానం చెప్పకుండా పారి పోవడానికి ప్రయత్నించడంతో అతనితో పాటు లారీలో ఉన్న ఇద్దర్ని కూడా విచారించారు.విచారణలో చేసిన నేరాన్ని అంగీకరించారు.వారి నుండి 1500 లీటర్ల డీజిల్,మోటార్, ఒక పైపు,లారీ స్వాధీనం చేసుకున్నారు.వీరు 2016 నుండి ఇదే విధంగా అద్దంకి,



సంతమగళూర్, పిడుగురాళ్ల, కేతేపల్లి ఏరియాలలో నేరాలు చేసి జైలుకు వెళ్లారు.ఈ కేసును ఛేదించిన సీఐ రాజశేఖర్, ఎస్సై క్రాంతి,ఎస్‌కె.యాకుబ్, హెడ్‌కానిస్టేబుల్ కృష్ణ, కర్నాకర్, కానిస్టేబుల్ సైదులు, ఆనంద్, మధులను ఎస్పీ అభినందించారు.



25న దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దళితులందరికి ఇవ్వాలని, దళిత బంధు కొరకు కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఎంవీఎన్‌భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం దళితులకు దళితబంధు ఇవ్వడం కోసం కాగితాల మీద కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.దళిత బంధులో అర్హులను గ్రామ సభల ద్వారా గుర్తించాలే తప్ప ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన వారికి ఇవ్వొద్దన్నారు.ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించి రాజకీయ జోక్యం లేకుండా దళితబంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నందిగామసైదులు,జిల్లా సహాయకార్యదర్శి పిండిగ నాగమణి, దుర్గారావు, జిల్లా నాయకులు రమణ, గిరి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ రాష్ట్ర నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ అరెస్టు

- 14 రోజులు రిమాండ్
- అరెస్టును ట్విట్టర్ వేదికగా ఖండించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-అనంతగిరి



సోషల్ మీడియాలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ నాయకుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనంతగిరి పోలీసులు బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాసును అరెస్టు చేసిన సంఘటన మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామంలో గల డంపింగ్ యార్డ్ నుండి దుర్వాసన, విషగాలి ప్రభావంతో అనారోగ్యానికి గురవుతున్నామంటూ గత కొంతకాలంగా ఆ గ్రామస్తులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నిరసన కార్యక్రమాలు పరిగణలోకి తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈనెల 21వ న జిల్లా కలెక్టర్‌తో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో పర్యటించిన సందర్భంలో డంపింగ్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఇప్పటికి ఇప్పుడు డంపింగ్ యార్డ్‌ను తరలించడం సాధ్యం కాదని అనువైన స్థలం లభించిన అనంతరం డంపింగ్ యార్డ్ తరలిస్తామని అప్పటివరకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు చెబుతున్న సందర్భంలో పదేపదే ఎమ్మెల్యే ప్రసంగానికి గ్రామానికి చెందిన ఒకరు అడ్డుపడ్డారు. ఈ సమయంలో సదరు వ్యక్తిపై ఎమ్మెల్యే అసహనానికి గురై మాట్లాడిన మాటలను వీడియో చిత్రీకరించడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలోనే కోదాడ ఉద్యమ కెరటాలు అనే వాట్సప్ గ్రూపులో వినయ్ అనే వ్యక్తి వీడియోను పోస్ట్ చేశారు. ఆ వీడియోని ఉద్దేశిస్తూ అదే పార్టీకి చెందిన షర్మిల అనే మహిళ ఎమ్మెల్యే పై కొన్ని అనుచితమైన వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేపై అనుచిత వ్యక్తులు చేసినందుకుగాను వెంకట్రాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేవుల కృష్ణ అనంతగిరి పోలీస్ స్టేషన్‌లో ఇరువురిపై ఫిర్యాదు చేశారు. ఇరువురి పై కేసు నమోదు అయింది. ఎమ్మెల్యే పై షర్మిల చేసిన అనుచిత వ్యాఖ్యలు గ్రూప్ అడ్మిన్‌గా ఉన్న బీఎస్పి రాష్ట్ర ఈసీ నెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ చేయించారని ఆయనపై కూడా కేసు నమోదు చేశారు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఈసీ నెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్, బీఎస్పీ నాయకుల అరెస్టును ట్విట్టర్ వేదికగా బీఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. అనంతరం కోర్టుకు తరలించడంతో కోర్టు 14 రోజులు రిమాండుకు పంపింది.

ప్రభుత్వభూమిని రక్షించాలని వినతి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని రాచకొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఓసీయస్ ప్రెస్టేజ్ వారు చేసిన లేఅవుట్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని సర్పంచ్,కొంతమంది వార్డుసభ్యులు రియల్‌ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై గ్రామ ప్రజలకు వర్తించాల్సిన భూమిని కాజేస్తున్నారని రాచకొండకు చెందిన కాత్రోతు రవీందర్ మంగళవారం చౌటుప్పల్ ఆర్డీవోకుకు వినతిపత్రం అందజేశారు.రాచకొండ గ్రామ పంచాయతీపరిధిలోని 84 సర్వేనెంబర్‌లో హైదరాబాద్‌కు చెందిన ఓసియస్ ప్రెస్టేజ్ వారు లేఅవుట్ చేసినప్పుడు.గ్రామాభివృద్ధికి కోసం 10శాతం భూమిని కేటాయించి లేఅవుట్‌లో చూయించారన్నారు.అట్టి స్థలంలో నిర్మించిన బోర్డులను తొలగించి సీలింగ్ ప్రభుత్వభూమిలో బోర్డులు నాటుతున్నారని పేర్కొన్నారు.చెరువులను ధ్వంసం చేసి ఇదే గ్రామ పంచాయతీ స్థలమని చెబుతున్నారన్నారు.

కంటి వెలుగుతో నేత్ర సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగుతో పేద ప్రజలకు నేత్ర సమస్యలు పరిష్కరించబడతాయని వైద్యాధికారి నవీన్ కుమార్ అన్నారు.మండలకేంద్రంలో మంగళవారం ఆర్‌అండ్‌బీ భవనంలో మూడవరోజు కంటి వెలుగు ప్రోగ్రాం నిర్వహించారు. రెండవ విడత కంటి వెలుగుని పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పురుషులు 55, స్త్రీలు 72 మొత్తం 127 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రములో కంటివెలుగు డాక్టర్లు డాక్టర్ మనీషా, డాక్టర్ ఝాన్సీ, సూపర్వైజర్లు యాకయ్య, కిష్టయ్య ఏఎన్‌ఎం సంతోషి, విజయలక్ష్మి, సత్యవతి, విజయ,మాధవి, సువర్ణ, వాణి,కళమ్మ, పాములపర్తి రామచంద్రారెడ్డి, ఆలేటి లింగం పాల్గొన్నారు.



మున్సిపాలిటీని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపాలిటీని పురపాలక సంఘం అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతానని ఆలేరు పురపాలక సంఘంచైర్మెన్ వస్పరి శంకరయ్య అన్నారు.పురపాలకసంఘంలో మంగళవారం మూడో వార్డు బూడిగ జంగాలకాలనీలో రూ.6 లక్షలతో చేపడుతున్న అండర్ డ్రయినేజీ నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పట్టణ అభివృద్ధికి ప్రముఖ పాత్ర పోషిస్తు న్నారన్నారు. రానున్నకాలంలో మరో రూ.50 కోట్లతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నామని తెలిపారు.అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, వైస్‌చైర్మెన్ మోరిగాడి మాధవివెంకటేష్, కౌన్సిలర్ బేతిరాములు, కో ఆప్షన్ సభ్యులు బింగి లతారవి, మాజీసర్పంచ్ దాసి సంతోష్, పట్టణ ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటిఅనిల్, సంతోష్, అంజన్‌కుమార్, ఆలేటిఅనిల్, కన కయ్యటింకు, సంతోష్, గణేష్, మోతే తిరుపతి, జాషువా, మత్తయ్య పాల్గొన్నారు.



రైతు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల సంఘం పరిధిలోని ముస్యాలపల్లి గ్రామ సభ్యుడు పసునాది పెద్దయాదగిరి (79) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, వారి కుటుంబవారసులకు రూ.30వేలను సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మీనర్సింహారెడ్డి చేతుల మీదుగా ఆర్థికసాయం అంద జేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ దంతూరి నర్సింహ, బ్యాంకు సిబ్బంది, రైతులు,సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి .మల్లారెడ్డి, సంఘం డైరెక్టర్లు గంధమల్ల వెంకటేశ్వర్లు, అంగడిబాలమ్మ, గుర్రం నాగరాజు, గాజరాజుసత్తయ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన రన్నింగ్, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థి క్రీడాకారులకు ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎస్.సూర్యనారాయణతో కలిసి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి రచన, రెండవ బహుమతి తేజస్విని, మూడవ బహుమతి కారుణ్య అందుకున్నారు.రన్నింగ్ పోటీల్లో మొదటి బహుమతి కామిని ప్రణయ్, రెండో బహుమతి పదో్రశాంత్, మూడో బహుమతి పనికిపాటి కిరణ్‌కుమార్‌రెడ్డి అందుకున్నారు.ప్రపంచంలో ఏ దేశంలో దక్కని విలువ మనసమాజంలో మహిళలకు దక్కుతుందని చెప్పారు.ఉపాధ్యాయులు యోగేశ్వర్‌రావు, మంద సోమరాజు, మహ్మద్ ఖాజాఅలీ, మండల కమిటీ సభ్యులు నాగరాజు, విక్రమ్, మాదాని నవీన్, సతీష్, మోరిగాడి రాజు,అంజయ్య ఆదిసూర్జిత్, పాసికంటి ఉదయ్,కల్యాణ్ పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఆలేరు మండలకేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంగకిరణ్ ఆలేరు మండలఅధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో మంగళవారం క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రధానకార్యదర్శి కర్రె అజయ్, షారాజపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాంతినాగరాజు, పాలసంఘం మాజీ చైర్మెన్ గాజుల దశరథ, సీనియర్ నాయకులు ఉట్కూరు సురేష్, సైదాపురం సురేష్,కారేరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యతను ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



ఫిబ్రవరిలో జరిగే కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా అభివృద్ధికి సంవృద్ధిగా నిధులు కేటాయించాలని, గతంలో కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించడంలో మొండిచేయి చూపారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగునర్సింహ అధ్యక్షతన సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి ఎనిమిదేండ్లవుతున్నా ప్రతి బడ్జెట్ సమావేశాల్లో జిల్లాకు నిధులు కేటాయించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివక్ష చూపుతూ జిల్లాను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతున్నాయన్నారు.ఈసారి బడ్జెట్ సమావేశాల్లో జిల్లాకు ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇచ్చి తోడ్పడాలని వారు అన్నారు. హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్న జిల్లాలో అదనపు రైల్వే లైన్లు అధునాతనమైన స్థాయిలో రైల్వే స్టేషన్ లేక అదే విధంగా అన్ని రకాల ఎక్స్ ప్రెస్ రైళ్ల భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న స్టేషన్‌లో ఆపాలని, హైదరాబాదు నుండి ప్రపంచ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి అవుతున్న యాదాద్రి దేవస్థానం వరకు మెట్రోలైన్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీబీనగర్‌లో ఉన్న ఎయిమ్స్‌కు ప్రత్యేకమైన నిధులు కేటాయించి ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలందించాలన్నారు.ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అదేవిధంగా మూసీ ప్రక్షాళన కోసం నమామిగంగా తరహాలో నిధులు కేటాయించాలన్నారు.మూసీ ప్రక్షాళన చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని, రామన్నపేట నుండి భువనగిరి వరకు నాలుగు లైన్ల రోడ్డును గతంలో అమలు చేసిన ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల ఇప్పటివరకు రెండు లైన్ల రోడ్ గానే ఉందన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో దానికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బస్వాపూర్ రిజర్వాయర్ లో భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితుల డిమాండ్ మేరకు బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలు పూర్తయ్యే విధంగా నిధులు కేటాయించాలని, అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాలువకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి కాల్వ పనులు పూర్తయ్యే విధంగా బాధ్యత తీసుకోవాలని, జిల్లా కేంద్ర ఆస్పత్రిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చి అన్ని రకాల వైద్య సేవలందే విధంగా అధునాతనమైన పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని రకాల పెన్షన్లకు నిధులు కేటాయించి అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, జిల్లాలో ఉన్న అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ సమావేశాల్లో అధిక నిధులు కేటాయించాలని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేకమైన నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని వారు అన్నారు. వీరితోపాటు సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శులు సిర్పంగి స్వామి, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బూర్గు కృష్ణారెడ్డి, పగిళ్ళ లింగారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేష్, గంగాదేవి సైదులు, బండారు నర్సింహ, దొడ యాదిరెడ్డి, మద్దెపురం రాజు, బోలాగాని జయరాములు, గుంటోజు శ్రీనివాసచారి, గుండు వెంకటనర్సు, గడ్డం వెంకటేష్, ఎం ఎ ఇక్బాల్, వనం ఉపేందర్, పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.5 వేల కోట్లు విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.5 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు.ఈ విషయమై ఆ సంఘం ఆధ్వర్యంలో భువనగిరి బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి, కలెక్టరేట్‌ను ముట్టడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపుమేరకు స్కాలర్‌షిప్‌లు,ఫీ జురీంయింబర్స్‌మెంట్, మెస్‌చార్జీలు పెంచాలని కోరారు.విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకుండా ఈ ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు.విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5000 కోట్లు లేవని చేతులు దులుపుకుంటు ందన్నారు.విద్యార్థులు కొట్లాడి అమరులై తెచ్చుకున్న రాష్ట్రంలో విద్యార్థులు బిచ్చం ఎత్తుకునేలా చేసిందన్నారు.మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు రూ.లక్షల కోట్లు ఉంటాయని కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడానికి బడ్జెట్ లేదని చేతులు దులుపుకుంటుందన్నారు.ప్రభుత్వం ఎందుకంటే వాటి మీద కమీషన్లు వస్తాయని, విద్యార్థుల మీద కమీషన్లు రావని చేతులు దులుపుకుం టుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు నర్సింహాగౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమండ్లపల్లి సంతోష్, బీసీసంఘం జిల్లా అధ్యక్షుడు రావులరాజు, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు పాక రమేష్, బీసీ సంఘం జిల్లా కన్వీనర్ వనగంటి వెంకటేష్‌యాదవ్, బీసీ విద్యార్థి సంఘం భువనగిరిటౌన్ ప్రెసిడెంట్ ఏడుమేకల లక్ష్మణ్, కొర్ర సంతోష్‌నాయక్, మేరావత్ దత్తునాయక్, భూక్యాబాలాజీనాయక్, సాయియాదవ్, రమాదేవి, ఉదయ్‌శ్రీ, శ్రీప్రియ, ప్రేమలత పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యువకులు క్రీడలతో మానసికోల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని ఆలేరు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ అన్నారు.మండలకేంద్రంలో మంగళవారం ఆలేరు ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో యాదాద్రి జిల్లా స్థాయి అంతర్ ఐటీఐ కళాశాలల క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసుకున్నారు.క్యారంబోర్డ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభి ంచారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల బోధకులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐటీఐ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొన్నారు.

మానవుడు మానవతా విలువలను మరిస్తే మనగడకే ముప్పు

నవతెలంగాణ-రామన్నపేట



మనిషి మానవతా విలువలను మరిస్తే మానవ మనుగడకు ముప్పు తప్పదని, బాలికల పట్ల వివక్ష, అసమానత, చిన్న చూపు తగదని రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు.జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో స్నేహిత పేరుతో అమలు చేస్తున్న కార్యక్రమం ఆదర్శనీయమన్నారు.ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆత్మస్థైర్యం కలిగించారు.బాలికలకు ఆరోగ్య చిట్కాలు, ఆత్మరక్షణ, బ్యాడ్‌టచ్, గుడ్‌టచ్ లైఫ్‌స్కిల్స్, బాలికల రక్షణ సమానత్వంపై 38 బృందాలతో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.నేటి సమాజంలో బాలిక రక్షణ పెనుసవాలుగా మారిందని, నాగరికత, సాంకేతికత, విద్య, విజ్ఞానం పెరుగుతున్న కొద్ది మనిషి తనను తాను మరచి మానవతా విలువలు పాటించక, చట్టాలను గౌరవించక అసాంఘీక తత్వానికిలోనై మనిషి రాక్షసుడిగా ప్రవర్తిస్తున్నాడన్నారు.బాలిక సంరక్షణ, విద్య అభివృద్ధిలో బాధ్యతగా మెలగాలని సూచించారు.బాలికలు ఆత్మధైర్యంతో ముందుకు సాగాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న షీ టీం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు, గురువులు బాలికలను ఎప్పటికప్పుడు వారితో స్నేహపూర్వకంగా మెలుగుతూ మనోధైర్యమును కల్పించాలన్నారు. సమాజంలో వారి ఎదుగుదలకు ప్రోత్సాహాన్ని అందించాలని ఆమె కోరారు. ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 100 సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ భూపతి నరేందర్, ప్రధానోపాధ్యాయురాలు జి జ్యోతి, మాజీ ఎంపీటీసీ సాల్వేరు రోజా లింగం, వార్డు సభ్యులు ఏటెల్లి సునీత శ్రీనివాస్, కొమ్ము సుస్మిత శేఖర్, ఉపాధ్యాయులు ఎండి తాహేర్, కే.సుజనాకుమారి, వై.రజినీదేవి, సబిహాభేగం, లియాఖత్‌అలీ,తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాథాశ్రమంలో రవిచంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు.మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, యువసేన అధ్యక్షులు జన్నాయికొడె జగన్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపురం జెడ్పీటీసీ వీరమల్ల భానుమతివెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఆలె నాగరాజు, లచ్చమ్మగూడెం సర్పంచ్ జన్నాయికొడె అలివేలు, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, తాడూరి పరమేశ్, బత్తులస్వామిగౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని ప్రభుత్వాస్పత్రిని వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నిఖిలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దవాఖానలో రోజువారి డ్యూటీ డాక్టర్ల యొక్క రిజిస్టర్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు.డాక్టర్లు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైనవైద్యం అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ ప్రభుత్వ దవాఖానలో డాక్టర్స్ రిక్రూట్మెంట్ లేక ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారన్నారు.నియోజకవర్గకేంద్రమైన ఆలేరు పీహెచ్‌సీలో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే ఈవిషయంపై స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ మండల కార్యదర్శి కొంపెల్లిసందీప్, ప్రధానకార్యదర్శి విజయ్, శ్రీరాములు, నవీన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గౌరమ్మదేవి గుడిని రోడ్డు వెడల్పులో తొలగించొద్దు

ఆలేరుటౌన్ : పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ బిడ్డ సిరియాల ఈల గౌరమ్మదేవి గుడిని తొలగించొద్దని ఆలయ పూజారి సమ్మక్క తెలిపారు.మండలకేంద్రంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.గుడికి 100 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఆలేరు రైల్వేగేట్ సమీపంలో సీపీఐ(ఎం) కార్యాలయం ప్రక్కన 100 ఏండ్ల కింద కావట్టి లక్ష్మీ గౌరమ్మదేవి ఆలయాన్ని నిర్మించిందన్నారు.ఆమె మరణానంతరం 20 ఏండ్ల పాటు పూజలు చేయకుండా ఉండేదని, 40 సంవత్సరాల నుండి తాను అమ్మవారిని పూజిస్తున్నానని తెలిపారు. ఈ గుడి ప్రాచీనకాలం నాటిదని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, ప్రజలందరిపైనా ఉందన్నారు.



చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్

నవతెలంగాణ-మోత్కూర్

చేనేతపై కేంద్ర ప్రభుత్వం వేసిన జీఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ డిమాండ్ చేశారు.మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చేనేత సంఘ భవనంలో మంగళవారం చేనేత కార్మిక సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదిన్నరేండ్లలో చేనేతరంగానికి కేంద్రబడ్జెట్‌లో నిధులను భారీగా తగ్గించిందని, సంక్షేమపథకాలను రద్దు చేసిందన్నారు.చేనేత, పవర్‌లూం సంక్షేమ బోర్డు కూడా రద్దు చేసిందని విమర్శించారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా జీఎస్టీ విధించి చేనేతరంగాన్ని, కార్మికుల నడ్డి విరిచిందన్నారు.చేనేతరంగాన్ని పరిరక్షించేలా కేంద్రప్రభుత్వం వెంటనే జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించాలని, చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏడాదవుతున్నా నేటికీ విధి విధానాలు ప్రకటించడం లేదన్నారు.చేనేత కార్మికులు ఇండ్లు, వర్క్‌షెడ్ కలిపి నిర్మించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని, వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత బీమా అమలుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు తాటి కర్నాకర్, పసునూరి నారాయణ, రేగోటి శ్రీను, రేగోటి సత్యనారాయణ, చిందం చంద్రమౌళి, పెండెం రాజారాం, బండారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మొల్లగూడెంలో కంటి వెలుగు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ ముల్లగూడెం గ్రామంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గొడుగురాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.పరీక్షల అనంతరం అవసరమున్న వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల నరేష్‌రెడ్డి, రెడ్డబోయినరాజు, డాక్టర్ భరత్‌కుమార్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన నల్లదీప్తి తన వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60 వేల చెక్కును మంగళవారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో చెక్కు మంజూరైందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంచి లలితమల్లయ్య, మాజీ ఎంపీటీసీ చింతల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు తోటకూరిశంకరయ్య,వెంకటరెడ్డి, మండల కోశాధికారి తోటకూరి పరమేష్, నాయకులు నల్లఎల్లయ్య,తమ్మల నీలయ్య,నల్లఉప్పలయ్య, నల్ల జహంగీర్, నల్లస్వామి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖలీదుకు రూ.60 వేలు, దూడల జయమ్మకు రూ.50 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ బండ పద్మపర్వతాలు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్,వార్డు సభ్యులు ధూడల శ్రీధర్, జిల్లా నాయకులు మొరిగాడి అశోక్, మాజీ సర్పంచ్ రవి,సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు కుమార్, రవీందర్, ఆంజనేయులు, సిద్దులు,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని తహసీల్దార్ రంగారావు అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్ఓల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండలంలోని ప్రతి ఓటర్ ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలోని ఓటర్ లిస్టులోని మార్పులు చేర్పులు వీలైనంత త్వరగా చేయాలన్నారు.ఓటరుజాబితా పారదర్శకంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, ఆర్ఐ వెంకటరెడ్డి, రామారావు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీపై చిత్రపటాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుమలగిరి మండలం తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడలపై దాత లయన్ టి.లక్ష్మణ్ సహాయంతో హృదయ అంతర్నిర్మాణం చిత్రపటం మరియు నాడీ కణం సంబంధించిన చిత్రపటాలు వేయించి, వాటి భాగాలను విద్యార్థినీ విద్యార్థులు సులభంగా గుర్తించే విధంగా పెయింట్ వేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, క్లబ్ సభ్యులు కృష్ణమాచారి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కే.లక్ష్మయ్య పాఠశాలహెచ్ఎం, ఉపాధ్యాయులు,పీఈటీ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సీఐటీయూ డైరీ అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

సీఐటీయూ 2023 డైరీనీ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్మిక పక్ష పాతి ఐక్య ఉద్యమాల సారథి అయిన సీఐటీయూను అభి నందించారు.



కలెక్టర్ కార్యాలయంలోని పరిశ్రమల శాఖ, లేబర్ కార్యాలయంలో పంచాయతీరాజ్, డీఆర్‌డీఏ కార్యాలయంలోని సిబ్బందికి ఈ సందర్భంగా సీఐటీయూ డైరీలు అందజేశారు.డైరీలు అందజేసిన సీఐటీయూ నాయకులను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వి.సాయికుమార్, దశరథ పాల్గొన్నారు.

దళితవాడల్లో పర్యటించిన ఎంపీపీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని దళితవాడలో ఎంపీపీ చింత కవిత రాదారెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలన్నింటిని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరి స్తామన్నారు. ఏళ్ళ తరబడి నుండి అపరిష్కృతంగా ఉన్న పనులకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ సలీం, వార్డు సభ్యులు నాగయ్య, కలకొండ మల్లీశ్వరి, డీలర్ నాగయ్య,కుక్కడపు బుచ్చయ్య, పెరుమాళ్ళ ప్రభాకర్, గొరైముచ్చు సిద్దయ్య, పల్లి పుల్లారావు, మాదాసు శ్రీను,సత్యంరెడ్డి, పచ్చిగోళ్ల రాంబాబు, చుక్కా బ్రహ్మం, గుండు తిరుమలి తదితరులు పాల్గొన్నారు.



కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

గత రెండు ఎన్నికల సందర్భాల్లో కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానన్న ముఖ్యమంత్రి తన వాగ్దానాన్ని అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు.బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఈబీసీ, మైనార్టీ విద్యార్థుల ఫీజుబకాయిలు ఇప్పటివరకు రూ.3 వేల కోట్ల వరకు పెండింగ్ ఉందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలను నెలకు రూ.1500 నుంచి రూ.3 వేల వరకు పెంచాలని కోరారు.పాఠశాల ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే మెస్‌చార్జీలను రూ.1100 నుంచి 2000 పెంచాలని కోరారు.విదేశీ విద్య కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి 20 లక్షల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం మేరకు 119 గురుకుల పాఠశాలలో మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి హుజూర్‌నగర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు, చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి హుజూర్‌నగర్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు రేఖ ఉపేందర్, కొండూరి పరమేష్, సోము విజయ్, పగిడి శివ, పర్వనబోయిన విక్రమ్, ఇరిజాల మనోజ్, దుండిగాల వెంకన్న, ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.





తుక్కాపురంలో సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమగ్ర శిక్ష తెలంగాణ వారు విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు.జిల్లాలో 146 ఉన్నత పాఠశాలలో ఈ ప్రోగ్రాం మంగళవారం ప్రారంభమవుతున్నందున తుక్కాపురం జెడ్పీహెచ్ఎస్‌లో ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షులు నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య,సర్పంచ్ పద్మా మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ముంత సతీష్, ఎంపీటీసీ రాసాల మల్లేష్‌యాదవ్, మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి, ఎడ్యుకేషన్ ఆఫీసర్ నిర్మల జ్యోతి, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, జనార్దన్, అనురాధ, సునంద, దేవి, శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

57వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపూర్ భూ నిర్వాసితులు రిజర్వాయర్ కట్టపై రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 57 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న భూ నిర్వాసితులందరికీ భూముల నష్టపరిహారం ఒకేసారి చెల్లించాలని కోరారు.గ్రామంలో ఉన్న అందరికీ ప్యాకేజీని కూడా అందించి హుస్నాబాద్‌లో ఏర్పాటవుతున్న ప్లాట్లు త్వరగా కేటాయించి ఇండ్లు నిర్మించుకోవడానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇదివరకు మా గ్రామ రైతులు అందరికీ భూముల నష్టపరిహారం వేస్తామని చెప్పి అధికారులు జనరల్ అవార్డు ప్రకటించడం జరిగిందనీ, అందులో కొందరికి మాత్రమే భూముల నష్టపరిహారం చెల్లించారని, నష్టపరిహారం రాని రైతులకు పాత జనరల్ అవార్డు తొలగించి ఇప్పుడున్న కొత్త అవార్డును ప్రకటించి మాకు భూముల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిన్న నర్సింహ, పిన్నం దశరథ , జిన్న పాండు, మెడబోయిన హరినాథ్, కుర్మిండ్ల రాములు, తోటకూర ఐలయ్య, దంతురి వెంకటేష్, జూపల్లి లక్ష్మీనర్సయ్య, ఆంజనేయులు,గ్రామస్తులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన సాయిబోయిన వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ రూ.5వేల ఆర్థికసాయాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణ, మేకలశ్రీనివాస్, కడుకుల ఎల్లేష్, మల్లయ్య, రామచందర్, కనకరాజు, కిష్టయ్య, శ్రీశైలం, సోమయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి దీపం ఆడపిల్ల

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఇంటికి దీపం ఆడపిల్లేనని బాల్యదశ నుండి బాలికను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహించి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సోలిపురం అరుణ అన్నారు.మంగళవారం అంగన్వాడీ విద్యార్థులకు స్వీట్లు,బిస్కెట్లు,పెన్సిళ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరిరూరల్/యాదగిరిగుట్ట

జాతీయ బాలిక దినోత్సవం సందర్భముగా యాదగిరిగుట్టలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి-భువనగిరి, జిల్లా ప్రభుత్వ ప్రభుత్వేతర సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమాన్ని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతిదేవి, ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి కె.దశరథరామయ్య, ప్రధాన జూనియర్ సివిల్‌జడ్జి డి.నాగేశ్వర్‌రావు, ఇతర ప్రభుత్వ, పోలీసు అధికారులు ప్రారంభించారు.ర్యాలీని బాలికల రక్షణ, చట్టపరమైన హక్కులు నినాదాలతో పాతగుట్ట,వీధుల్లో చైతన్యయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లాన్యాయమూర్తి కె.మారుతిదేవి మాట్లాడుతూ నేటి సంఘములో బాలిక రక్షణ పెనుసవాలుగా మారిందన్నారు.నాగరికత, సాంకేతికత, విద్య, విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మనిషి తనను తాను మరిచి మానవతా విలువలు పాటించక, చట్టాలను గౌరవించక అసాంఘీకశక్తుల్లాగా లోనై మనిషి రాక్షసుడిగా ప్రవర్తిస్తున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో బాలసంరక్షణ సమితి అధ్యక్షులు బి.జయశ్రీ, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.కేశవరెడ్డి, ఆలేరు న్యాయవాదులసంఘం అధ్యక్షులు శ్రీహరి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ శ్రవణ్‌కుమార్, ట్రాఫిక్ సీఐ శివశంకర్, సీఐ సైదయ్య,డీసీపీఓ సైదులు, డీఆర్‌డీపీ ఏపీఓ రమణ, పోలీసు యంత్రాంగం, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పారాలీగల్ వాలంటీర్లు మల్లేష్, కె.వెంకటేశ్వర్లు, శ్రీశైలం, శివ, సత్యనారాయణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట :జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కే.మారుతి దేవి,ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి కె.దశరథ రామయ్య,జూనియర్ సివిల్‌జడ్జి డి.నాగేశ్వర్‌రావు మాట్లాడారు.నేటి సంఘంలో బాలిక రక్షణ పెనుసవాల్‌గా మారిందన్నారు.నాగరికత సాంకేతిక విద్య, విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మనిషి తనను తాను మరిచి మానవతా విలువల్లో పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాల సంరక్షణ సమితి అధ్యక్షులు బి జయశ్రీ, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.కేశవరెడ్డి ,శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ శ్రవణ్‌కుమార్,సీఐలు సైదయ్య, శివశంకర్, డీసీపీఓ సైదులు,డీఆర్‌డీపీ ఏపీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చోటాఖాన్ కరాటే కార్యక్రమం పాఠశాల చైర్మెన్ రాజుబోయిన కొండల్ మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు అకాడమీ జిల్లా అధ్యక్షులు దర్శనం క్రాంతికుమార్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ సకాలంలో విడుదల చేయడానికి నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి నగర సంఘటన కార్యదర్శి సామల అఖిల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 18 లక్షల మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌లపై ఆధారపడి చదువుతున్నారన్నారు.రాష్ట్రం వచ్చి తొమ్మిదేండ్లు గడుస్తున్నా స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు.యూనివర్సిటీల్లో వీసీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామల సాయి, సంజన, పల్లవి, నవదీప్, గోవింద్ లు పాల్గొన్నారు.

మేలుజాతి దూడల ప్రదర్శనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

మేలుజాతి దూడల ప్రదర్శనను విజయవంతం చేయాలని మండల పశు వైద్యులు వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో విలేకరులతో మాట్లాడుతూ నేడు జరిగే మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు పశు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. పశు రైతులు తమ పశువుల సంతతిని పెంచుకునేందుకు తగు సూచనలు ఉంటాయని తెలిపారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామ స్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ గుండు నరేందర్ కోరారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడానికి అనేక అవకాశాలు ఉన్నాయని, కార్యకర్తలు కష్ట పడి పని చేసి పార్టీని పటిష్టపరిచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విఫల్యాలను ఎండగట్టాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులుగా గుండా శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శులుగా దొంతగాని బిక్షం, కారింగుల అంజయ్య, ముఖ్య సలహాదారులు పాలడుగు రమేష్, రామయ్య, ఉపాధ్యక్షులుగా ఎదురుగట్ల ఆంద్రయ్య, గాదె శ్రీనయ్య, కార్యవర్గ సభ్యులుగా చౌగాని వెంకన్న, పాలడుగు జనార్దన్, చిటికెల జానయ్య, ఎదురుగట్ల వసంతం, పోలగాని సైదులు, పొట్టెపాక వినమ్, గుండు మణి, సైదులు ఎన్నికయ్యారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-మునగాల

వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం వాసవీ క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో మాధవరం ప్రభుత్వ పాఠశాలలో 108 మంది విద్యార్థులకు టై, బెల్ట్, బెడ్జిలు పంపిణీ చేశారు. మండలంలోని విద్యార్థులందరికి ఇలాంటి సేవలందిస్తామని క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ గవర్నర్ వంగవీ టీ. వెంకట గురుమూర్తి, మండల క్లబ్ అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ పెనుగొండ దుర్గా ప్రసాద్, జిల్లా జాయింట్ ట్రెజరర్ వాసా శ్రీని వాసరావు, జోన్ చైర్మెన్ చిల్లంచర్ల శ్రీని వాసరావు, వజ్రపు మణిదీప్, చక్కా కి శోర్, అర్వపల్లి రామారావు, ఆర్యవైశ్య లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన జిజేఆర్ కప్ క్రీడాపోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల స్థాయిలో గెలిచి మండల స్థాయిలో నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలవాలని ఆమె కోరారు. ప్రతి జీవితంలో గెలుపు ఓటములు అనేవి సహజమన్నారు.అలాగే ఈ పోటీలలో గెలిచిన ఓడిన ఇంకా ముందుకు వెళ్లాలనే ఆశయంతో ప్రతి ఒక్కరు ఆలోచన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌నాయుడు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉజ్వల సంతోష్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ విద్యార్థులకు డమ్మీ రైఫిల్స్ అందజేత

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు గుత్త అమిత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల ఎన్సీసీ విభాగం విద్యార్థులకు మంగళవారం 65 వేల రూపాయల 25 డమ్మీ రైఫిల్స్‌ను అందజేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘనశ్యామ్ గారు అధ్యక్షత వహించగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కడారి మల్లేష్, లైబ్రరీయన్ దుర్గాప్రసాద్, వెంకటేశం, ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

నవతెలంగాణ-దామరచర్ల

మండలకేంద్రంలో పద్మశాలిల ఆధ్వర్యంలో మంగళవారం భక్త మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు యలగందుల కృష్ణవేణి, జాతీయ చేనేత ఐక్య వేదిక జిల్లా యువజన విభాగ కార్యదర్శి చిదిరాల ప్రవీణ్, మండల అధ్యక్షుడు తిరందాసు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షుడు యాద్రమధ కుమార్, కోశాధికారి చెరిపల్లి పట్టాభి రామయ్య, గౌరవాధ్యక్షుడు. చెరిపల్లి వెంకటేశ్వర్లు, మహిళా సభ్యులు రూపా దేవి, సువర్ణ, లక్ష్మీ, పద్మ శాలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -చిట్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు కంటిచూపుతో బాధపడే వారందరూ శిబిరాలకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని చిట్యాల తహసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పురపాలక కార్యాలయంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందాడి రామ దుర్గారెడ్డి .వైద్య అధికారి గట్టు కిరణ్ కుమార్. కంటి వైద్యులు సరస్వతి. పద్మావతి. వైద్య సిబ్బంది గుండా లా శ్రీనివాస చక్రవర్తి .సత్యనారాయణ . హెల్త్ అసిస్టెంట్స్ మరియు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభగల గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలి

- క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన దుబ్బాక నర్సింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ, నల్లగొండ కలెక్టరేట్

ప్రతిభగల గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని టీపీసీసీ సభ్యులు దుబ్బాక నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్జీ కళాశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను దుబ్బాక నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ధృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, నాయకులు పాశం నరేష్‌రెడ్డి, తుమ్మల లింగస్వామియాదవ్, కౌన్సిలర్లు బొంత శ్రీను, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు అల్లి సుభాష్‌యాదవ్, జహంగీర్, పనస శంకర్, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, అల్లంపల్లి నరసింహ, జోగు వెంకటేశ్వర్లు, మర్రి మదన్, కొండేటి సతీష్, పగిళ్ల శివ, సైదులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మైనారిటీ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య

నవతెలంగాణ-భువనగిరి

మైనార్టీ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి యాదయ్య కోరారు.మైనారిటీ గురుకుల పాఠశాల భువనగిరి,పాఠశాల పేరేంట్స్ కమిటీ చైర్మెన్ షేక్ హమీద్‌పాషా సంయుక్తంగా ఏర్పాటు చేసిన భువనగిరి జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాల యందు 2023-24 విద్యాసంవత్సరానికి గాను నిర్వహిస్తున్న ప్రవేశాలకు సంబంధించిన అవగాహనా సదస్సును మంగళవారం పట్టణంలోని షాదీఖానలో నిర్వహించారు. పేరేంట్స్ కమిటీ చైర్మెన్ హమీద్ పాషా మాట్లాడారు.మైనారిటీ విద్యార్థుల తల్లిదండ్రులు అపోహలు విడనాడి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఏర్పాటు చేసిన గురుకులాల్లో తమ పిల్లలను చేర్పించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భువనగిరి మున్సిపల్ కోఆప్షన్ సయ్యద్ అఫ్జల్, ఆబేద్‌అలీ, జావిద్‌ఖాద్రి, ఇస్మాయిల్, ఖాజం, ఇంతియాజ్, ముజీబ్, ఆమీర్, ఇస్తియాక్, హర్షద్, ముకీం పాల్గొన్నారు.

మార్కండేయ దేవాలయం నిర్మాణం పూర్తికి కృషి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరులో శ్రీ మార్కండేయస్వామి దేవాలయం నిర్మాణం పూర్తి కోసం కృషి చేస్తామని ఆలయ ట్రస్ట్ చైర్మెన్ పోచం నారాయణ, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు అన్నారు.మోత్కూరు మండల, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ మార్కండేయస్వామి ఆలయ ప్రాంగణంలో మార్కండేయస్వామి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పద్మ బ్రాహ్మణ పురోహితులు ఏలూరు మత్స్యగిరి, మహేశ్వరం నాగరాజు సమక్షంలో మార్కండేయస్వామి చిత్రపటానికి పూలమాలలేసి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు పోచం భిక్షపతి, నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, గంగులరాములు, పోచం కన్నయ్య, వంగరి రాములు, మంచె గోవర్ధన్, నల్లయాదగిరి, గుండు ప్రసాద్, ఆనపత్తుల వెంకన్న, చింతకింది చంద్రమౌళి, జిల్లా రవీందర్, పోచం సోమయ్య, పోచం కనకసేన, వారాలరాకేష్, గంజిగోవర్ధన్, తాటిలక్ష్మణ్, రేగోటియాదగిరి, ముషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని సీతలతండాలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం గ్రామ సర్పంచ్ గుగులోతు సోనీసైదా, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని అందించినట్లు పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ నాగేందర్, డాక్టర్ కే శంకర్, సిబ్బంది రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు

నవతెలంగాణ-నకిరేకల్

పనికేర లింగయ్య మృతి పీడిత ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పేర్కొన్నారు. మంగళవారం శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో పనికిర లింగయ్య సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై ఎర్రజెండ చేతపట్టారన్నారు. నకరేకల్ ఎమ్మెల్యేగా నర్రా రాఘవరెడ్డి ఉన్న హయాంలో నకరేకల్ సమితి అధ్యక్షుడిగా సీపీఐ(ఎం) నుండి పనికిరా లింగయ్య అధ్యక్షులుగా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాడు చేసిన అభివృద్ధి నేటికీ ఆదర్శంగా ఉందని వారి త్యాగాలు నేటి తరానికి మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి మొలుగురి సైదయ్య, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదక్క, గురజాల గ్రామ సర్పంచ్ గుండా శ్రీనివాస్, తొర్రూరు జెడ్పీటీసీ మంగళ పెల్లి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ వసంత, మాజీ సర్పంచ్ కృష్ణమోహన్, ప్రముఖ న్యాయవాది మామిడి బాలయ్య, ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యులు వస్కుల గోపి, ఏపూరి సోమన్న, జిల్లా నాయకులు మారపాక ఉగ్రయ్య, నలుగురి రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.



గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

- చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-4, గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా విద్యార్థులకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఆ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి తెలిపారు.మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని శాసనమండలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉచిత శిక్షణ ఫిబ్రవరి 2న ప్రారంభిస్తున్నామన్నారు. గ్రూప్-4, గ్రూప్-2 అభ్యర్థులతో పాటు, ఇటీవల ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ పొందిన అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ ఇస్తామన్నారు.ట్రస్టు ద్వారా 600 నుండి 700 మందికి శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు.శిక్షణలో పాల్గొని అభ్యర్థులు విద్యార్థులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.50 రోజులపాటు అనుభవ అధ్యాపకులచే శిక్షణ ఇస్తామన్నారు.శిక్షణలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ట్రస్టు నిర్వహించే పరీక్షల్లో పాల్గొనాలని తెలిపారు.ఈ సమావేశంలో తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్, సుందర్ పాల్గొన్నారు.

కార్మిక,కర్షక నేత చంద్రన్న

నవతెలంగాణ-దేవరకొండ

కార్మిక, కర్షక పక్షపాతి హనుమంతు చంద్రన్న అని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో మాజీ సర్పంచ్ హనుమంతు చంద్రన్న 18వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నేత దివంగత చంద్రన్న అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హనుమంతు వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, పున్న వెంకటేశ్వర్లు, ముత్యాల సర్వయ్య, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటీ, లోకసాని తిరుపతయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, హనుమంతు సాయి, శ్రీనివాస్‌గౌడ్, రాఘవాచారి, గాజుల రాజేష్, వర్మ దీప్లా, చింతపల్లి పుల్లయ్య, అభిషేక్, బీ.రాములుగౌడ్, చిత్రం ఏసోబు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల, కుర్రోని తండ గ్రామాలలో ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమం భాగంగా గ్రామంలో 57 లక్షల రూపాయల తో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్, నూతన ప్రాజెక్టుల నిర్మాణం, 24



గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వితంతులకు వికలాంగులకు నూతన పెన్షన్, వంటివి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన అన్నారు . దేశంలో ఎక్కడా కూడా ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,రైతుబంధు అధ్యక్షులు కే లింగారెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు పంది రుద్రమ్మ శ్రీను, లచ్చి రామ్ నాయక్, గుండెబోయిన లింగం యాదవ్ ఎంపీటీసీ జగన్ నాయక్, ఎంపీడీవో బాల్రాజ్ రెడ్డి ఉపసర్పంచ్ ఏకుల సురేష్ తులసి రామ్ తదితర టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన మాజీ మంత్రి జానారెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని పిల్లిగుండ్ల తండాలో నూతనంగా శ్రీ దత్తాత్రేయ, వెంకటేశ్వర, ఆంజనేయ, గణపతి, నందీశ్వర, ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవానికి మంగళవారం మాజీ మంత్రి, సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారి,గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ రమావత్ శంకర్ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు,ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,మండల అధ్యక్షులు రమావత్ కృష్ణ నాయక్,ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్,స్థానిక సర్పంచ్ బాజు శంకర్ నాయక్, ఉప సర్పంచ్ ముని,శ్రీను,రాజు,జబ్బార్,చందర్, సైదా,బాలు, భాను చందర్,స్వామి,నెహ్రు, మంజి, ఫుల్ సింగ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని 10 గ్రామాలలో మంగళవారం మునుగోడు శాసనసభ్యులు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ జెండాలను ఎగుర వేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలతో త్వరలో నియోజకవర్గనికి కావలసిన కొత్త బీటీ రోడ్లు, డబల్ రోడ్లు మంజూరు అవుతున్నాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి, గజ్జల శివారెడ్డి, పానుగంటి వెంకన్న గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహరావు, పోగుల వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ రఘుపతి, మండల ఏఈ సతీష్ రెడ్డి, సర్పంచులు అంగిరేకుల పాండు, బుషిపాక లీల ప్రియ, విష్ణు, సర్దార్, జల్లల యాదమ్మ సైదులు, కొండ్రెడ్డి ఏడుకొండలు, ఎంపీటీసీ బెక్కం రమేష్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-దేవరకొండ

జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బాల్యవివాహాల వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా మంగళవారం బాల్య వివాహాలపై కలిగే నష్టాల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బాలికలకు ఉన్నతమైన విద్య, చైల్డ్ హెల్ప్ లైన్, ఆపద సమయంలో తనకు తాను ఎలా కాపాడుకోవాలో చట్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ భాగ్యమ్మ, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఎన్.రాధా, ఎం.విజయలక్ష్మి, డీ.చిట్టెమ్మ, అంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ :బాలికల పట్ల వివక్షత చూపవద్దని, బాలికలకు కూడా అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని సీడీపీఓ లావణ్యకుమారి అన్నారు. మంగళవారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ, మర్రిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టాలని, బాల్య వివాహాలు నిర్మూలించాలని పేర్కొన్నారు. ఆడబిడ్డలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ఆట పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ యశోద, పద్మ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ హాజరై మాట్లాడారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు, మూఢనమ్మకాలపై నాటికలు టీఎల్ఎం మేళానునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శైలజ, పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సగం కాలిన శవం వివరాలు లభ్యం

- హాలియావాసి కంభంపాటి ఏడుకొండలుగా గుర్తింపు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామ శివారులోని మోటే లక్ష్మయ్య వ్యవసాయ పత్తి భూమి వెనకాల ఉన్న వెంచర్లో ప్లాట్ నెంబర్ 96 ముందు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కలిసి గుర్తుతెలియని మగ వ్యక్తిని హత్య చేసిన మృతదేహంపై ఉన్న పచ్చబొట్ల ఆధారంతో మీడియాలో వచ్చిన వార్తలు సోషల్ మీడియాలో వచ్చిన సమాచారంతో మంగళవారం అతని సోదరుడు గుర్తించినట్లు నార్కట్‌పల్లి సీఐ శివరాంరెడ్డి, ఎస్ఐ రామకృష్ణగౌడ్ తెలిపారు. హాలియా గ్రామానికి చెందిన కంభంపాటి ఏడుకొండలు(28) హైదరాబాదులో డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మండల పరిధిలోని చెరువుగట్టులో కంభంపాటి ఏడుకొండలు తల్లి దేవస్థానం వద్ద జీవ నం సాగిస్తుంది. గత నాలుగు రోజుల క్రితం తల్లి వద్దకు వచ్చి వెళ్లినట్లు అతని సోదరుడు కంభంపాటి నరేందర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు తమ సోదరుని మరణం పై విచారణ జరిపి చర్య తీసుకోగలరని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కేతపల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కేతేపల్లి మండల ప్రత్యేక అధికారి రంజిత్ తెలిపారు. అయితే పెల్లి మండలంలోని కేతపల్లి కొర్లపాడు గ్రామాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలను మంగళవారం పరిశీలించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ మండల వైద్యాధికారి అర్చన, కంటి వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



గుర్తు తెలియని అడమనిషి మృతదేహం మండలంలో లభ్యంమైందని రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు. మండలంలోని యాదగ్గపల్లి గ్రామ శివారులో అవంతిపురం వద్ద సాగర్ బి2 కెనాల్‌లో కొట్టుకొని వచ్చినట్లు తెలిపారు. ఆ మనిషి ఆచూకీ ఆడగగా గ్రామంలో భిక్షాటన చేస్తూ ఉండేదని చెప్పినట్లు తెలిపారు. ఆమె పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కేసును సీఐ సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంపీపీ దంపతుల పెండ్లి రోజు వేడుకలు

నవతెలంగాణ-నాంపల్లి



మంగళవారం నాంపల్లి ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఎంపీపీ దంపతులను పూలమాలలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి వేడుకగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పాత్రికేయులు టి యూ డబ్ల్యూ జె మండల అధ్యక్షులు తిరుమణి శేఖర్, నాంపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కోరె మురళి, పూదరి పురుషోత్తం, నక్క శ్రీను, ఎంపీపీ దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులు పెద్దలు, జావేద్, సయ్యద్, కిరణ్, మంజుల, సంధ్య, ఉత్తమ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్‌పై శిక్షణ

నవతెలంగాణ-చండూరు

వ్యవసాయ సహాయ సంచాలకులు , మునుగోడు డివిజన్ లోని ఎరువుల డీలర్లందరికీ ఫర్టిలైజర్ ఆన్లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ పై శిక్షణ మండలంలోని బంగారుగడ్డ గ్రామంలోని రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు వ్యవసాయ శాఖ డివిజన్ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య పాల్గొని మాట్లాడారు. ఎరువుల డీలర్లు అందరూ కూడా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా లైసెన్స్ రెన్యువల్, లైసెన్స్‌లో ఏదైనా మార్పుల కోసం ఆన్లైన్లో అప్లై చేసుకునే విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చండూర్, మునుగోడు, మర్రిగూడ మండల వ్యవసాయ అధికారులు పి మల్లేష్, ఎస్ శ్రీనివాస్, ఏ స్పందన పాల్గొని ఎరువుల డీలర్లకు తగు సూచనలు చేశారు. అనూష, ఏఈఓ బంగారుగడ్డ,చండూరు, మునుగోడు, మర్రిగూడ నాంపల్లి మండలాల ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నందున విద్యార్థులకు నాణ్యమైన మెను అందించాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు వసతి గ్రహ సిబ్బందికి సూచించారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాలను తనిఖీ చేసి, అక్కడ సిబ్బందితో మాట్లాడి మెనీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. డీఎస్ఓ వెంట సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావు, లింగస్వామి తదితరులు ఉన్నారు.

దామోదరాచారికి బెస్ట్ టీచింగ్ అచివ్‌మెంట్ అవార్డు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల దశాబ్దపు (2012-2022) బెస్ట్ టీచింగ్ అచీవ్మెంట్ అవార్డును నాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బీ. దామోదర చారికి మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. బోధనలో వివిధ మెలకువలతో బోధించినందుకుగాను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్వేతా రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ, బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-నాంపల్లి

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ డి. లావణ్య కుమారి పాల్గొని విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికల రక్షణ, బాల్య వివాహాల నిర్మూలన గురించి అవగాహన కలిగించటం జరిగింది. ఈ సందర్భంగా బాలికల విద్య పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ,, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శశికళ పద్మ ప్రమీల పార్వతి అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత కోసం పాటుపడాలి

నవతెలంగాణ-నల్లగొండ, నల్లగొండ కలెక్టరేట్



జాతీయ సమైక్యత కోసం ఎన్సీసీ క్యాండేట్లు పాటుపడాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల ఎన్సీసీ విద్యార్థులకు డమ్మి రెఫైల్స్‌ను ట్రస్టు ఆధ్వర్యంలో అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ గన్ శ్యామ్, మల్లేష్, వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్ష్యులు వనం వెంకటేశ్వర్లు, అయితగాని స్వామిగౌడ్, దుబ్బా అశోక్ సుందర్, మునస వెంకన్న, మందడి మధుసూదన్‌రెడ్డి, హరి కృష్ణ, హన్ను, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-హాలియా

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం చలమారెడ్డి గూడెంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేశ రవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని కంటి వెలుగు కార్యక్రమానికి తీసుకొచ్చి వాళ్ళ సమస్యను పరిష్కరించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ నితిన్, మెడికల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, డాక్టర్ సుదర్శన్, సైదులు, మున్వర సైదమ్మ సరోజ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

26 నుంచి మండలస్థాయి టోర్నమెంట్ క్రికెట్ టోర్నీ

నవతెలంగాణ-డిండి

జనవరి 26 నుంచి డిండి మండలస్థాయి క్రికెట్ పోటీలను కిష్టంపల్లిగేట్ వద్ద నిర్వహించనున్నామని ఆర్గనైజర్ వరికుప్పల శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న డ్రా తీయడం జరుగుతుందని, ప్రథమ బహుమతి రూ.25,116, ద్వితీయ బహుమతి రూ.10116 ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభ రుసుము 1000 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవలని తెలిపారు. ఇతర వివరాలకు 7981950310, 9951034925, 9963232735, 9110522499 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని, ఈ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథులుగా ఆదివాసీ జాతీయ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌లాల్‌నాయక్, డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, అతిథులుగా డిండి మండల ఎస్సై సురేష్, తహశీల్దార్, ఎంపీడీఓ గిరిబాబు, వంగూర్ మండల ఎస్సై కురుమూర్తి, కొర్ర కిషన్ నాయక్ హాజరు కానున్నారని, వీ.వెంకటేష్, వీ. సైదులు, వీ.రాజు, ఓ.సాయి, రవి, తిరుపతయ్య ఆర్గనైజర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు.



శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ 51వ వార్షిక బ్రహ్మోత్సవాలు,జాతర కార్యక్రమాలు నేటి డేరా కార్యక్రమంతో మొదలై శనివారం స్వామి వారి కళ్యాణంతో ముగుస్తాయని ఆలయ కమిటీ చైర్మన్,ఎంపీటీసీల మండల పోరం అధ్యక్షుడు మెగావత్ బన్సీలాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు కొబ్బరికాయల వేలంపాట ఉంటుందని,ఆసక్తి ఉండి పాల్గొనేవారు రూ.20వేల డిపాజిట్ చేసి పాల్గొనాలన్నారు.పరిసర ప్రాంత గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదములు స్వీకరించాలన్నారు.జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.



ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి

ఈనెల 26న రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడలో చేపట్టే ట్రాక్టర్ ర్యాలీని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి మంగళవారం తెలిపారు . రైతుల సమస్యల కోసం నిర్వహించే ఈ ర్యాలీని రైతులు ,కార్యకర్తలు విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన ,ఎంపీటీసీ చల్లబట్ల చైతన్య, సిపిఎం నాయకులు ప్రణీత్ రెడ్డి, బోంగర్ల వెంకటయ్య, కోడరేక్క వెంకన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ నుండి సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ-వేములపల్లి

కాంగ్రెస్ పార్టీ నుండి 20 కుటుంబాలు మంగళవారం సిపిఎంలో చేరినట్లు సిపిఎం మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మొలకపట్టణం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కుటుంబాలు సిపిఎం సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీకి చెందిన వారిని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి బలవంతంగా చేర్చడం సరైంది కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడడం వాళ్ళ స్థాయికి తగినది కాదన్నారు. సిపిఎం పార్టీకి చెందిన ఎల్లమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండు గంటలకే మాతృ పార్టీ అయినా సిపిఎం లోకి చేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, బిక్షం, లింగయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించి వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన ప్రతిరోజు మండలంలో ఎంతమందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు అందజేస్తున్నారని ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు కార్యక్రమంలో నాంపల్లి ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత, జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, ఇట్టం వెంకటరెడ్డి, గజ్జల శివారెడ్డి, పానగంటి వెంకన్న గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, నాంపల్లి సత్తయ్య, గౌరు కిరణ్, ప్రభుత్వ వైద్యులు సయ్యద్ ఇక్బాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎండి సత్తార్, కంటి వెలుగు డాక్టర్లు డి. ఉదయ్ కిరణ్, శ్రీనివాస్, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు ఎదుళ్ళ కవిత, ఎదుళ్ళ సునీత, వివో ఏలు సైదా బేగం, అలివేలు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





విద్యుత్ సబ్ స్టేషన్‌కు స్థల పరిశీలన

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

అనునిత్యం ప్రజలతో ఉండి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నేత రమావత్ రవీంద్ర కుమార్ మన ఎమ్మెల్యే గా ఉండడం మన అదృష్టమని పెద్దగట్టు సర్పంచ్ దేపావత్ నరేందర్ నాయక్ అన్నారు. మంగళవారం యల్లాపురం గ్రామంలో విద్యుత్ లో వోల్టేజి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మంజూరైన 2.36 లక్షలతో నూతనంగా నిర్మించే సబ్ స్టేషన్కు సర్పంచ్ సమక్షంలో విద్యుత్ అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతమైన పెద్దగట్టు గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఏర్పాటుకు కృషి చేశారని, అదనంగా 10 లక్షలు తాత్కాలిక పరిష్కారానికి కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆర్.నారాయణ, దేవరకొండ విద్యుత్ ఏడి సైదులు, కన్స్ట్రక్షన్ ఏడి శంకరయ్య పీఏ పల్లి విద్యుత్ ఏఈ ఓర్సు కావ్య ,కన్స్ట్రక్షన్ ఏఈ సైదులు, గోవింద్, మురళి తదితరులు పాల్గొన్నారు.



మీ సమస్యను పరిష్కరిస్తాం దీక్ష విరమించండి

- డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-హాలియా

చెన్ను అరుణ గోవిందరెడ్డి దంపతులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజు చేరుకుంది. ఇలాంటి న్యాయమైన పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘ నాయకులు వంద మంది వచ్చి మద్దతు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా సంబంధిత డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి సూచన మేరకు తక్షణమే సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు. దీనికి కారణం అయిన వారిపై చర్యలు తీసుకుంటామని డీపీఓ ఫోన్ ద్వారా తెలియజేశారు. హాలియా సీఐ గాంధీ నాయక్, అనుముల ఎంపీడీవో లక్ష్మి సమక్షంలో నిమ్మరసంతో దీక్ష విరమింప చేశారు. కోర్టు ఆర్డర్లో నాలుగు వారాలు గడువు ఉందని నాలుగు వారాల అనంతరం తప్పక బాటమ్ క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, ఐద్వా సీనియర్ నాయకురాలు గంగారాధమ్మ, జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, కత్తి శ్రీనివాసరెడ్డి, కారంపూడి ధనమ్మ, పొదిల వెంకన్న, రమేష్ తదితరులు ఉన్నారు.

వేతనాల కోసం పారిశుద్ధ్య కార్మికులు పనులు బంద్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున పారిశుద్ధ్య పనులు బందు చేశారు. కార్మికులు పనులు బందు చేశారన్న విషయం తెలుసుకున్న మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ రహదారి బంగ్లాకు చేరుకొని వారితో మాట్లాడారు. ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు మూడు నెలల వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో పారిశుద్ధ కార్మికులు తిరిగి పనుల్లోకి వెళ్లారు. టిఆర్ఎస్కెవి మున్సిపాలిటీ అధ్యక్షుడు చిలువేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మెలో సంఘం అధ్యక్షులు వంటెపాక కృష్ణయ్య, ఉపాధ్యక్షులు నారగోని కృష్ణ, కొండ సురేష్, ప్రధాన కార్యదర్శి బట్ట యాదయ్య, కార్యదర్శి కదిరె సైదులు, కోశాధికారి పి.బి పరమేష్, ఒంటెపాక కొండయ్య, సభ్యులు వెంకటమ్మ, అంజమ్మ, కౌసల్య, శోభ, సునీత, దేవకమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.



చెరువుగట్టు హుండీ రూ.32,04,800

నవతెలంగాణ -నార్కట్ పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టు లో గల శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, భక్తుడు సమర్పించిన కానుకల హుండీని మంగళవారం లెక్కించారు.గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.6,54,000 గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 25,50,800 లు మొత్తం కలిపి 49రోజులకుగాను రూ. 32,04,800 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్ పేర్కొన్నారు. ఇట్టి హుండీల లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనరు కె. మహేందకుమార్, దేవస్థాన , చెర్వుగట్టు సర్పంచ్ మల్లబాలకృష్ణ, నల్లగొండ దేవాదాయ శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంటు ఎన్. నిఖిల్, దేవస్థాన పర్యవేక్షకులు జి. తిరుపతిరెడ్డి, దేవస్థాన ప్రధానార్చకులు పి. రామలింగేశ్వర శర్మ, శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, నందిగామ, ఐ.డి.బి.ఐ., చెర్వుట్టు బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.